సంపుటం 12 సంచిక 19

స్థాపితం 1925 రిజిష్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

20 — 1 — 1959 హైదరాబాద్ మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

101012

సైక్లింగ్‌లో అబ్దుల్ ముత్తికి ప్రథమబహుమతి

హైదరాబాద్, జనవరి 19

ఆంధ్ర ప్రదేశ్ సైక్లింగు సంఘ యాజమాన్యంలో జరిగిన నూరుమైళ్ళ సైకిల్ పోటీలో అబ్దుల్ ముత్తి ప్రథమ బహుమతిని పొందాడు. పురావాపూల్ నుండి జడ్చర్లకు వెళ్ళి గావడానికి అతనికి 5 గంటల 15 నిముషాల 29 సెకన్లు పట్టింది.

రామస్వామి, కె. ఎస్. దయానంద్ ద్వితీయ తృతీయ స్థానాల్ని పొందారు.

80 మైళ్ళ జూనియర్ల పందెంలో శ్రీ ఆర్. జగన్నాథం గెలుపొందారు.

"నేనుఅవిభక్త మద్రాసుకు చెందినవాడినే"

కోయంబత్తూర్, జనవరి 19: "నేనింకా అవిభక్త మద్రాసు రాష్ట్రానికి చెందినవాడినని భావిస్తున్నాను గాని దానికి తెలుగువల (ఆంధ్ర) వాడినని చెప్పుకోవడం ఇష్టం" లేదని భారతప్రభుత్వ రెవిన్యూ పౌరవ్యయాల మంత్రి శ్రీ తెలివాడ గోపాలరెడ్డి నిన్న సాయంత్రం యిక్కడొక సభలో అన్నారు.

ఆంధ్రుడు చెందినవాడని ఎవరయినా తనను పేర్కొంటే విచారపడుతానని ఆయనఅన్నారు.

"ఆంధ్రులు, తమిళులు, కన్నడిగులు, మళయాళీలు అంతా కలిసి సుఖంగా జీవించిన పూర్వ మద్రాసు రాష్ట్రానికి చెందిన వాడినే నేను జ్ఞాపకముంచుకొంటా"నని ఆయన అన్నారు.

నెహ్రూ కార్యదర్శి మత్తాయ్ రాజీనామా

రెండునెలల సెలవు అనంతరం ఏప్రిల్ 1నుండి ఆమోదం

న్యూఢిల్లీ, జన 19

ప్రధాని స్పెషల్ అసిస్టెంటు శ్రీ ఎం. ఓ. మత్తాయ్ యీ మధ్య అందజేసిన రాజీనామాను ప్రధానినెహ్రూఆమోదించారు.

ఫిబ్రవరి 1 నుండి మత్తాయ్ రెండు నెలల సెలవుపై వెళ్తారు. ఆ సెలవు పూర్తయిన వెంటనే రాజీనామా అమల్లోకి వస్తుంది.

మత్తాయ్ ప్రధాని నెహ్రూకులేఖ వ్రాస్తూ తాను రాజీనామా నివ్వదలిచినట్లు వెల్లడించిన అభిప్రాయం గత శనివారం నాడు బహిరంగ పరుచబడింది.

మత్తాయ్ రాజీనామా ఆమోదింపబడినట్లు యీ సాయింత్రం ప్రధాని కార్యాలయం నుండి ఒక ప్రకటన వెల్వడింది.

కమ్యూనిస్టులు కొందరు, కొన్ని పత్రికలు తనపైన తన తల్లిపేరిట ఏర్పరచబడిన నిధిని గురించి విపరీత వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నందున శ్రీ మత్తాయ్ తాను రాజీనామానివ్వదలచినట్లు నెహ్రూకు వ్రాసి ఉన్నారు. శ్రీ మత్తాయ్‌కిగల వ్యక్తిగత ఆస్తి, ఆయనతల్లి పెంచమ్మ పేరుతో ఏర్పడిన ట్రస్టు విషయాల్లోను ఇటీవల తీవ్రవిమర్శలు చెలరేగాయి.

శ్రీమత్తాయ్ గత 18 సంవత్సరాలుగా ప్రధానినెహ్రూతోపనిచేస్తున్నారు ఆయన బ్రహ్మచారి. ధనవంతుడు; ఎక్కువ ఖర్చు లేనందున ఆయనకు వచ్చే ఆదాయం మిగులుతుందని నెహ్రూకు వ్రాసినలేఖలో మత్తాయ్ వ్రాసుకున్నారు.

భారతీయ నాట్య సంఘం

తిరిగి అధ్యక్షురాలుగా శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ ఎన్నిక

న్యూఢిల్లీ, జనవరి 19

భారతీయ నాట్య సంఘం (థియేటర్ సెంటర్) అధ్యక్షురాలుగా తిరిగి శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ ఎన్నికయ్యారు

భారతీయ నాట్య సంఘం 8వ వార్షిక సమావేశం నేడిక్కడ జరిగి ఉపాధ్యక్షులుగా ఐ-సి సైన్, డా॥ రాఘవన్, వి. సి. మేహతా, కాళీచరణ పట్నాయక్‌లు ప్రధాన కార్యదర్శిగా ఆర్-వి. ధనిజా ఎన్నికయ్యారు.

రాష్ట్రపతి రిపబ్లిక్ దినోత్సవ సందేశం

జనవరి 25వ తేదీ రాత్రి 8-30 గంటలకు

న్యూఢిల్లీ, జన 19

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జనవరి 26వ తేదీ రాత్రి 8-30 గంటలకు జాతికి సందేశాన్నిస్తారు వీరి ప్రసంగాన్ని ఆలిండియా రేడియో అన్ని కేంద్రాలు కిలే చేయగలవు.

జనవరి 26న ఉదయం 9-15 నిముషాలకు రిపబ్లిక్ దినోత్సవ పరేడు మరియు ఇతర కార్యక్రమాలపై ప్రత్యక్ష వ్యాఖ్య రేడియో కేంద్రాల నుండి వినిపించబడుతుంది.

...—

శ్రీ మారుతీ భక్తసంఘం అధ్యక్షుడు శ్రీ మాన్ హనుమన్తరావులు లంకా వేంకటేశ్వరశాస్త్రి వర్యవేక్షణమున చిక్కడపల్లి, జవహర్ నగర్ (లేబరు కాలనీ) వివేకనగరముల మధ్యనున్న శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయమువద్ద "శ్రీ హనుమ ద్విజయోత్సవములు" జనవరి 20, 21వ తేదీలలో అఖండనామ సంకీర్తన పరాయణముతో జరుపబడును.

కుటుంబనియంత్రణకై బ్రహ్మచర్యానుష్ఠానం

ప్రచార సప్తాహానికి ప్రారంభోత్సవం కావిస్తూ గవర్నర్ శ్రీ సచార్ సలహా

హైదరాబాద్, జన 19

ఆంధ్రప్రదేశ్ కుటుంబనియంత్రణ సమితివారు తలపెట్టిన కుటుంబ నియంత్రణ సప్తాహాన్ని యీ సాయింత్రం ప్రారంభిస్తూ రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన సచార్ జనాభా పెరుగుదలను నిరోధించడానికి బ్రహ్మచర్యానుష్ఠానమే శరణ్యమని సూచించారు.

ఈ సమావేశానికి రాష్ట్రశాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బ్రహ్మచర్యం అనుసరించడమంటే పెండ్లిచేసుకోకుండా ఉండడమేకాదనీ వివాహితులుకూడా బ్రహ్మచర్యాన్ని అవలంబించవచ్చుననీ మతసంస్థలు, సాంఘికసంస్థలు, కళాశాలలు పాఠశాలలద్వారా కూడా యీ విధానం ప్రచారానికి తేబడాలని గవర్నర్ శ్రీ సచార్ తెలిపారు. ఈనాడు జనాభా నిరోధావశ్యకతపై విన్నాభిప్రాయాలులేవు. సంతానాభివృద్ధికి పూర్వం ఆశీర్వదించేవారుగాని యీనాడా ఆశీస్సులక్కరలేదు. దేశంలో జనాభా పెరుగుదవల్ల తలసరి భూమిమీనుపు ఎకరమైనాఉండేది ఇప్పుడు 87 సెంట్లకు తగ్గిపోయింది. అందుకని కింకేకన్న తినేవారు ఎక్కువైన పరిస్థితిలో జనాభా నిరోధం అవసరం అని గవర్నర్ అన్నారు.

శ్రీ శాళేశ్వరరావుకు కూడ బ్రహ్మచర్యానుష్ఠానంఅవశ్యకతనుఅంగీకరిస్తు ఇందువల్ల జాతినైతిక స్థాయి పెంపొందగలదన్నారు: బ్రహ్మచర్యాన్ని పునరుద్ధరించడం ఒకవంక, కృత్రిమ గర్భనిరోధ పద్ధతులొకవంక సాగవలసిందేనని ఆయన తాను పూర్వం కృత్రిమ పద్ధతులను ఒప్పకపోయినా నేటి సమాజ స్థితిగతుల దృష్ట్యా అభిప్రాయం మార్చుకున్నానన్నారు. కుటుంబ నియంత్రణం యీ నాటివరకు ఉన్నత తరగతుల్లోని వారికీ వస్త్రాల వినసకర్రలకే అవసరంగా ఉంటూ వచ్చిందనీ కాని ఇకనది పేదవారికికూడా అవసరంకాగలదని శ్రీ శాళేశ్వరరావు పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త కుటుంబ నియంత్రణాన్ని ఆరోగ్య సర్వీసులో విభాగంగా చేర్చాలని కోరారు. దేశం అన్ని రంగాల్లోనూ ఎంతగా ముందంజవేసినా గమనించడానికి వీలులేకుండా జనాభా అధిక్యం అడ్డుగా నిలుస్తున్నందునజనాభా నిరోధం ముఖ్యాంశమని ఆమెపేర్కొన్నారు.

సమితి గౌరవ కార్యదర్శి శ్రీమతి జానకీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ వచ్చే యేటికి ప్రతి జిల్లాలో ఒక సమితిశాఖ ఏర్పాటుచేస్తామనీ పూర్తి శాలాన్ని వినియోగించి పనిచేసే ప్రచార పర్యటన దళాల్ని నిలుపుతామనీ తెలియజేశారు.

డా॥ శ్రీమతి పి. సారథి కృతజ్ఞతలర్పించింది.

ఆంధ్రనుండి ఇంకా కేరళకు బియ్యం కొనుగోలు

శ్రీ తిమ్మారెడ్డితో చర్చలకు శ్రీ కె. సి. జార్జి ఆగమనం

త్రివేండ్రం, జనవరి 19

ఆంధ్ర ప్రదేశ్ ఆహార మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డితో చర్చలు జరిపేందుకు యీ సాయింత్రం విమానంలో కేరళ ఆహార మంత్రి శ్రీ కె సి. జార్జి హైదరాబాదు బయలు దేరి వెళ్లారు. ఆంధ్రనుండి కేరళకు ఇంకా ధాన్యంకొనే అవకాశాలను గూర్చి ఆయన హైదరాబాదులో చర్చలు సాగిస్తారు.

హైదరాబాదుకు బయలు దేరేముందు శ్రీ జార్జి రాష్ట్రాహార సలహా సంఘసమావేశంలో పాల్గొన్నారు.

అన్ని పార్టీలతో సమాలోచించి రాష్ట్ర ఆహార విధానాన్ని రూపొందిస్తూ తద్వారా లభించాల్సిన సహాయ సహకారాల్ని వివరిస్తూ కేంద్రానికి ఒక మెమోరాండం సమర్పించాలని యీ సలహా సంఘం నేడు నిర్ణయించింది. మెమోరాండం తయారు చేయడానికి ఒక ఉపసంఘం ఏర్పాటయింది.

ఈ సలహా సంఘ సమావేశానికి ఆహార ఆందోళన సాగిస్తున్న పి.ఎస్.పి. ప్రతినిధులు తప్ప కాంగ్రెసు, కమ్యూనిస్టు, ముస్లింలీగ్ ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు,

గద్వాలకు కళాశాల ఆవశ్యకత

హైస్కూలు వార్షికోత్సవాల్లో ప్రస్తావన

గద్వాల, జనవరి 19

స్థానిక, పరిషత్తోన్నత పాఠశాల వార్షికోత్సవాలు. పాఠశాల ఆవరణలో ఈనెల 16వ తేదీనాడు జరిగినవి. పట్టణానికు ప్రాంతీయ ఉపవిద్యాశాఖాధికారులు శ్రీ మీర్జా మహమ్మదలీబేగ్ అధ్యక్షత వహించారు. మహబూబ్ నగరం జిల్లాకలెక్టరు శ్రీ పి. వెంకటరత్నం నాయుడు సభలను ప్రారంభించారు- ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రోపన్యాసకులు డాక్టరు శ్రీ పి. రామరాజు కాళిదాసు వాఙ్మయమును గురించి ఉపన్యసించారు.

ఈ పాఠశాల వార్షికోత్సవాల సందర్భంలో ఉదయం నుంచి ప్రభాత భేరీలోపాటు నగరమంతటా "పాదుపు ఉద్యమ ప్రభావము పాఠశాల విద్యార్థులపై జరుపబడినది. ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ మురళీధరరెడ్డిచే ఉదయం పతాకవందనం జరుపబడినది. సాయంత్రం పాఠశాల ఆవరణలో ఎ-సి-సి- విద్యార్థుల సైనిక విద్యాన ప్రదర్శనలు నిర్వహింప బడినవి.

జిల్లా కలెక్టర్ శ్రీ పి- వెంకటరత్నం నాయుడు గద్వాల పాఠశాల ఎ-సి-సి- విద్యార్థుల సైనిక విన్యాసములను చాలా మెచ్చుకున్నారు. పాఠశాల విద్యార్థుల పరీక్షా ఫలితాలూ ముఖ్యంగా హెచ్-యస్-సి- పరీక్షా ఫలితాలు అభివృద్ధిదాయకంగా ఉండడమును గురించి అభినందిస్తూ విద్యార్థులు కేవలం పరీక్షలలో యెక్కువ మార్కులు తెచ్చుకోడంలో ఉత్తీర్ణులు కావడంతోటే వారి విద్యుక్తధర్మాలు తీరిపోవనీ భావిపౌరులూ భావి దేశనాయకులూ కావలసిన నేటి విద్యార్థులు శారీరక, వైజ్ఞానిక సాంస్కృతిక సంపత్తులతోపాటు శీలపటిష్ఠత, నైతికభావన, దైవభక్తి, ఉపాధ్యాయుల యెడ గురుభావన కల్గిఉండడం. అత్యవసర మన్నారు; ఈనాడు దేశంలోని విద్యార్థులలో స్వతంత్రీ భావనాశక్తికి మారుగా విశృంఖల భావావేశం అతివ్యాప్తి పొందుచున్నదనీ, శ్రమశిక్షణ క్షీణించిపోవుచున్నదనీ ఉపాధ్యాయులు సైతము జీతముల కొలతలద్దలోధనలు కాక మాధ్యులవరకే దృష్టి నివంకుచితవరచక విద్యార్థులలో ఆధ్యాత్మిక నైతిక శీల సంపన్నత్వముపట్ల దృష్టిని కేంద్రీకరించిఉంచాలనీఅర్థిస్తూ గద్వాల పాఠశాల త్వరలో కళాశాల స్వరూపం దాల్చాలని తమ ఆకాంక్షను తెలిపుచున్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీయుత మేడిపాటినూర్యారెడ్డి తమ పాఠశాల నివేదికను చదివి వినిపించారు.

కొత్త సంవత్సరానికి అమెరికా బడ్జెట్

రక్షణ వ్యయం పెరుగుదల

వాషింగ్టన్, జన 19

విదేశాలకు సహాయం చేయడానికి అమెరికా సైనిక, ఆర్థిక స్థోమతను పెంచడానికి తోడ్పడే

77000 డాలర్ల బాలన్స్‌డ్ బడ్జెట్‌ను ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు కాంగ్రెసుకు పంపారు.

1960 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రక్షణ వ్యయం కొంత పెరిగింది.

మోటార్ పన్నుల్ని పెంచాలని ప్రెసిడెంట్ సూచించాడు.

కొత్త ఆయుధాల విషయమై తగినంత అభివృద్ధి కనబడిందని ఐసెన్‌హోవర్ పేర్కొన్నారు. అంతప్రాముఖ్యంలేని ఆయుధాలు తొలగించబడినవి.

అత్యవసర రక్షణ అవసరాలు యీ బడ్జెట్‌వలన తీరుతున్నవనిఐక్ అన్నారు.

అమెరికా, దానిపై ఆధారపడిన దేశాల రక్షణకు 4,580 కోట్ల డాలర్లు ఖర్చుచేయబడును-

పేకమిటీ సిఫారసుల నిరసనసభ

హైదరాబాద్, జన 19

గతవారము హైదరాబాదులో ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల నాంపల్లిలో జరిగిన సిటి ఉపాధ్యాయుల సభ 'వార్డు ఎ అండ్ బి' సెక్టరులఆధ్వర్యమున పేకమిటీ సిఫారసుల వ్యతిరేకించుటకు శ్రీ వి.పి. రాఘవాచారి అధ్యక్షతను జరిగింది. ఈ సభకు అధిక సంఖ్యలో నగర ఉపాధ్యాయులుహాజరయిరి. ప్రభుత్వోపాధ్యాయ సంఘపు కనీసవు డిమాండ్లు సిద్ధించుటకై ఫిబ్రవరి 1న రాష్ట్రమంతటా జరుగబోవు నిరసన సభలు, ప్రదర్శనములు విజయవంతము చేయవలెనని అధ్యక్షులు ఆదేశించిరి. అగ్రసైటింగ్ సెక్రెటరి శ్రీ వామనరావు తన వ్రాసంగంలో 11 సంవత్సరములక్రితం పూర్వపు హైదరాబాదు రాష్ట్రమున పోరాటము, త్యాగముతో లభించిన ఉపాధ్యాయుల గౌరవము ప్రస్తుత ప్రభుత్వము తగ్గించుటతో తెలంగాణా ఉపాధ్యాయుల భావిజీవితము దుర్భరమగునని వక్కాణించిరి. నాంపల్లి మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. యల్. శాస్త్రి తన ఉపన్యాసములో ప్రభుత్వము చేతనము లెక్కువచేయలేకపోయిన ధరల తగ్గుదల ఉపాధ్యాయులకు గృహసౌకర్యము వైద్యచికిత్స,పిల్లల విద్యాసౌకర్యములు చూపవలసిన బాధ్యత వహింపవలెననిరి. 'వార్డు ఎ' సెక్రెటరి శ్రీ రంగారావు ఉపాధ్యాయులందరు ఐకమత్యముతో ఉద్యమమును నిర్వహింపవలెనని కోరిరి. సిటి అధ్యక్షులు శ్రీ పుట్టిభాస్కర్ వందన సమర్పణము లర్పించిరి.

మేడ్చల్ విద్యాకమిటీ తీర్మానములు

మేడ్చల్, జన 19

నిన్న మేడ్చల్‌లో జరిగిన విద్యాకమిటీ సమావేశము. కమిటీ అధ్యక్షులు శ్రీ వై. లింగయ్య అధ్యక్షతను జరిగినది. ఆమోదింపబడిన రెండుతీర్మానములలో మొదటిది పంచాయతీ సమితికి ప్రాథమిక పాఠశాలల అప్పగింతను అభినందిస్తూ. పాఠశాలల స్థాయిని అభివృద్ధి చేయుటకు, ఉపాధ్యాయుల సంక్షేమముపట్ల ప్రత్యేక బాధ్యత వహించుట కనుగుణ్యముగా సమితి పరిపాలన జరుగవలెనని కోరినది. రెండవ తీర్మానములో కమిటీ హైస్కూలునుండి 9వ తరగతిని ప్రభుత్వ సీనియర్ బేసిక్‌స్కూలుకు చేర్చిన తర్వాత అర్హతగల ప్రధానోపాధ్యాయుని నియమింపక పోవుటకు విమర్శించింది. శిక్షణ జరగిన పట్టభద్ర ఉపాధ్యాయులు లేకపోవుట వలననుప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు మెట్రిక్ ప్రైయిడ్డు మాత్రమే అయియుండుటవలన, పాఠశాలస్థాయి దిగజారుటకు విచారించి విద్యాశాఖ సత్వర చర్యలు తీసికొనవలెనని కోరింది.

17వ తేదీన మేడ్చల్ కాలూ కాలోని ప్రాథమిక పాఠశాల లన్నియు సమితి కప్పగింపబడినవి.

ప్రభుత్వోపాధ్యాయ వార్షిక మహాసభ

హైదరాబాద్, జన 19

హైదరాబాదులో ఫిబ్రవరి 7,8 తేదీలలో జరుగబోవు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ వార్షిక మహాసభ ఆహ్వానసంఘ సమావేశము 18 జనవరిన జరిగిన కార్యక్రమము తుది స్వరూపమును నిర్ణయించింది. సభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పుట్టిభాస్కర్ అధ్యక్షతను జరిగింది. కేంద్రవిద్యాశాఖ మంత్రి డా॥ కె. యల్. శ్రీమాలి ఫిబ్రవరి 7వ తేదీనసమావేశమును ప్రారంభించెదరు. ఢిల్లీ విశ్వవిద్యాలయము వైస్ ఛాన్సెలర్ డా॥ వి-కె-ఆర్-వి రావు అధ్యక్షత వహించెదరు. 8వ తేదీన డాక్టర్ రావు అధ్యక్షతను జరుగబోవు 'విద్యాప్రమాణములు' చర్చావేదికలో పలువురు విద్యావేత్తలు పాల్గొందురు. అనంతరము, సెక్షనల్ సమావేశములు యీ కింది శీర్షికలపై జరుగును: ఆచరణాత్మక పాఠ్యప్రణిక విద్య విద్యాశాఖ పరిపాలనావికేంద్రీకరణము, బహుళార్థక ఉన్నతపాఠశాలలయందు బోధనా ప్రణాళిక" 'విద్యార్థుల పఠనపు అలవాట్లు, భాషాబోధన మొదలయినవి. ప్రత్యేక విద్యాప్రదర్శనము కూడ జరుగును. సుమారు 10,000 మంది డెలిగేట్లుయీసమావేశమందుపాల్గొనగలరు.

కాశ్మీర్‌లోయలో అతిశీతలత

సరస్సులు, నదులు ఘనీభవించిన వైనం

శ్రీనగర్, జన 18

భారతదేశంలోని మంచినీటి సరస్సులలో పెద్దది శ్రీనగర్‌కు సమీపంలోగల డాల్ సరస్సు ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతఘనీభవనస్థాయినుంచి 12 డిగ్రీలు పడిపోయినందున ఘనీభవించినది. ఝీలమ్ నది యొక్క కొన్ని ఉపనదులు ఈ ప్రదేశపు గాలిమీద ప్రాంతాలలో అతి చల్లదనంవల్ల పేరుకొనిపోయినవని గూడా సమాచార మందినది.

1954 తర్వాత డాల్ సరస్సు ఝీలమ్ ఉపనదులు ఘనీభవించడం ఇదే తొలిసారి.

శ్రీనగర్‌కు అవసరమైన నీటి సరఫరాను చేసే రిజర్వాయర్‌ను నించే ఇక్కడికి 15 మైళ్ళ దూరంలోగల హార్వాన్ సరస్సు గూడా గడ్డకట్టినది. దీనివల్ల శ్రీనగర్‌కు మంచినీటి సరఫరాలో కొంత అవరోధం ఏర్పడినది. శ్రీనగర్‌లో నేడు రికార్డయిన ఉష్ణోగ్రత ఘనీభవనస్థాయికన్నా 12డిగ్రీలు తక్కువగా ఉన్నది. ఆరురోజుల తరువాత నేడు ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ విమానం వార్తాపత్రికలను ఇతర టపాను తీసుకొని వచ్చినది.

.....

దొంగగా మారిన రిక్షావాలా అరెస్టు

హైదరాబాద్, జన 19

బొంబాయికి చెందిన బాబూఖాన్ అనే రిక్షావాడు నిన్న తెల్లవారుజామున రిటయిర్డు మునసబ్ మేజిస్ట్రేటు బషీరొద్దీన్ యింట దొంగతనం చేస్తుండగా పట్టుబడినాడు.

అంతకుముందు రోజున ఆ ఇంటివారు బాబూఖాన్ రిక్షాలో ఎగ్జిబిషన్‌కు వెళ్ళి విలువైన వస్తువుల్ని కొన్నారట. దానినిలట్టి అది ధనికుల గృహమని అతడు భావించాడట.

...—

బ్యాంకాఫ్ ఇండియా లిమిటెడ్ ఆదాయ వ్యయ పట్టిక

హైదరాబాద్, జన 19

తనిఖీ లెక్కలనుబట్టి ఇతర ఖర్చులకొరకు చేసిన మామూలు యేర్పాట్లతరువాత 1958 డిసెంబరు 31 వ తేదీ ఆఖరువరకు పూర్తయిన లెక్కలప్రకారము బ్యాంకాఫ్ ఇండియా యొక్క ఆదాయ వివరములు బ్రాట్ ఫార్వర్డు కావించబడ్డ రు.16,02,8818-24 లతో సహా మొత్తం రు. 1,01,79,476-54 ఉన్నది. ఇన్‌కమ్‌టాక్స్‌సూపర్‌టాక్స్‌ల కొరకు ఏర్పాటు చేసినది. రు. 25 లక్షలు. 1956 జూన్ 30 వ తేదీ ఆఖరుకు అర్ధసంవత్సరము కొరకు రాబడిపన్ను లేనట్టి 6 శాతము రేటు ప్రకారం శాశ్వాలిక డివిడెండ్ రు. 18 లక్షలు పంచిపెట్టుటకు లభించిన నిల్వ రు. 58,79,476-54. ఇన్‌కంటాక్స్‌లేకుండా ఫదిశాతము రేటు ప్రకారం చెల్లించదలచిన డివిడెండును సంవత్సరమునకు 16 శాతము చెల్లించుటకు డైరెక్టర్లు ఉద్దేశించినది రు. 80 లక్షలు

ఉద్యోగులకు బోనస్ చెల్లించుటకు ఉద్దేశింపబడిన మొత్తం 28,79,476-54 రూపాయలు,

పట్టణాలలో జనన మరణాల శాతం

న్యూఢిల్లీ, జనవరి 19

30 లేలకు పైగా జనభాగం మన దేశపు పట్టణాలలో నమోదు చేయబడిన జనన మరణాల శాతము 1958 నవంబర్ నెలలో ఈ విధంగా ఉన్నది.

నవంబర్‌లో వెయ్యి జనాభాకు 32 మంది చొప్పున జనవాలు 12 చొప్పున మరణాలు రిజిస్టరయినవి. అంతకు క్రితం నెలలో అనగా అక్టోబర్‌లో వెయ్యికి 33 మంది జనవాలు, 13 మరణాలు సంభవిల్లినవి .

అధికోత్పత్తి, తిండిగింజల సక్రమ పంపిణీకి సంస్థ

రాష్ట్రప్రభుత్వాలు నెలకొల్పాలని ఉత్తరజోనల్ కౌన్సిల్ సమావేశంలో పంత్ సూచన

జైపూర్, జనవరి 19

హోంమంత్రి పండిట్ పంత్ నిన్న యిక్కడ ఉత్తర జోనల్ కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభిస్తూ తిండిగింజల ఉత్పత్తిని అధికం చేయడానికీ, యిప్పుడున్న వాటిని సక్రమంగా పంపిణీ చేయడానికీ ఒక సంస్థను నెలకొల్పడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు.

అధికోత్పత్తికి కృషి చేయవలసిందిచివరకు నైతులేనని ఆయనన్నారు.

ఈ సమావేశంలో రాజస్థాన్, పంజాబ్, కాశ్మీర్ ముఖ్యమంత్రులు, హిమాచల ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ చీఫ్ కమిషనర్ పాల్గొన్నారు.

ఉత్తరజోన్ అంతకూ ఒకే పోలీసు దళాన్ని ఏర్పాటు చేయ ఉద్దేశించిన పథకాన్ని అమలు జరపాలని కౌన్సిల్ నిర్ణయించినది.

ఆర్థికాభ్యున్నతికి కృషి చేయండి

దేశప్రజలకు హోంమంత్రి పంత్ విజ్ఞప్తి

జైపూర్, జనవరి 19

కేంద్ర హోం మంత్రి పంత్ నేడిక్కడ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన బహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ దేశ ఆర్థికాభివృద్ధి, దారిద్ర్యం, నిరుద్యోగం, నిరక్షరాస్యతలనిర్మూలనకు కృషిచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశం అనేక రంగాలలో సత్వర పురోభివృద్ధిని సాధిస్తున్నదనీ, తనఆశయాల సాధనకు ఎన్నో పంచవర్ష ప్రణాళికల్ని అమలు జరపవలసి ఉన్నదనీ పంత్ అన్నారు. దేశ నిర్మాణంలో యువతరం వారి పాత్ర ముఖ్యమైనదని ఆయనన్నారు. ప్రజలుభాష, మతం ప్రాతిపదికపై ఆలోచించక, అంతా భారతీయులమే ననుకోవాలని ఆయనన్నారు.

భారతదేశంలోని ప్రజలలో 80 శాతం గ్రామాలలో నివశిస్తారనీ, అయినా వారు బయటనుండి తిండిగింజల్ని దిగుమతి చేసుకోవాలనీ ఆయనన్నారు. కొన్ని దేశాలలో 20 శాతం ప్రజలే గ్రామాలలో నివశించి వ్యవసాయంచేసినా వారు తమ దేశానికి సరిపడినంత ఆహారాన్ని పండించడమేగాక ఎగుమతికూడ చేస్తున్నారు, అందువలన భారతదేశం యిప్పటి పంటపై రెట్టింపు పండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చాల మంది ప్రజలకు ఉద్యోగం కలిగించగల లఘు పరిశ్రమల్ని ఎక్కువగా నెలకొల్పడం అవసరమని హోంమంత్రి అన్నారు.

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ ప్రసంగిస్తూ కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమన్నారు. పాకిస్తాన్‌లో ఎవరు అధికారానికి వచ్చి వా కాశ్మీర్‌ను స్వాధీన పర్చుకొంటానని ప్రకటిస్తారనీ, కాని ఎవ్వరూ దాన్ని తీసుకోలేక పోయారనీ, అది ఎవ్వరి జాగీర్ కాదనీ బక్షీ అన్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు

పృథ్వీరాజ్ కపూర్ చే

"పఠాన్" 20-1-59 మంగళవారం రాత్రి 9-0 గం॥

"కిసాన్" 21-1-59 బుధవారం రాత్రి 9-0 గం॥

ప్రవేశ రుసుము (ప్రతిరోజు) రు. 10/. 5/. 3/. & 1.

టికెట్లు లభించు ప్రదేశములు:

ఎగ్జిబిషన్ థియేటర్ (ఫోన్: 5625)

నాట్యసంఘం, సికింద్రాబాద్: (ఫోన్: 6284)

నేటి సమాజంలో స్త్రీలు

శ్రీమతి కడప రామసుబ్బమ్మ ప్రసంగం

హైదరాబాద్, జన 19

రెడ్డి బాలికావసతిగృహ రజతోత్సవపు రెండవ దిన కార్యక్రమము ఈ సాయంత్రంఅధ్యక్షురాలుశ్రీమతి పి- వెంకటరమణమ్మ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీమతి రంగమ్మ ఓబుల్ రెడ్డి స్వాగతమిచ్చారు. శ్రీమతి కడప రామసుబ్బమ్మ ఈసమావేశంలో ప్రసంగిస్తూ స్త్రీల అభివృద్ధికై అనేక సలహాలనిస్తూ నిన్న శ్రీ సంజీవరెడ్డి కావించిన ప్రసంగాన్ని ప్రస్తావించి అన్ని విషయములలో స్త్రీలు పోటీ చేయకూడదు అను అభిప్రాయముతో తాను పూర్తిగా ఏకీభవించనన్నారు. తన వ్యక్తిత్వమును నిలుపుకొనుటకు అవసర విషయములలో పురుషులతో సమానంగా స్త్రీలు పోటీచేయవలసిందేనని అయితే చిన్న చిన్న వాటికి మాత్రం పోటీ చేయడం కూడదనీ స్త్రీలు తమ మాతృత్వము, సతీత్వమును చక్కగా కాపాడుకొంటూ గృహ నిర్వహణలో పురుషులకు సహాయ పడవలెననీ ఆమె అన్నారు. పురుషులు కూడ స్త్రీల గౌరవ మర్యాదలను నిలువబెట్టే వాతావరణమును కల్పించవలెనన్నారు. స్త్రీలు రాజకీయములో పాల్గొనవసరంలేదని అంటున్నారు కాని మనరాజ్యాంగ చట్టము ప్రకారము స్త్రీలు కూడ భాగస్వాములు కావలయునన్నారు. ఈసందర్భములో సుభద్రార్జునులకు, సత్యభామ కృష్ణునకు యుద్ధ సమయంలో చేసిన సహాయ్యమును కొనియాడారు. రుద్రమదేవి, ఝాన్సీ రాణి ఉదాహరణలు కూడ ఆమె పేర్కొన్నారు.

శ్రీమతి పి- వెంకటరమణమ్మ తన అధ్యక్షోపన్యాసంలో యీనాటి సమాజంలో స్త్రీ తనకు లభించిన అవకాశాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలనీ, ప్రతి జీవనరంగములోను స్త్రీలుప్రవేశించిబాధ్యతాయుత ఉన్నతస్థానాలనుపొందాలనీ కోరారు. బాలికలు విద్యార్జనతోపాటు శీలసంపత్తిని కూడా పాదించాలన్నారు. సహకార, సహయోగ, సమన్వయ వాతావరణంలో కృషిని సాగించాలని ఆమె విద్యార్థినులకు విజ్ఞప్తి చేశారు.

పిమ్మట వినోద కార్యక్రమం జరిగింది-

కలకత్తా అంతటా పొగ మంచుమయం

రవాణాలన్నీ నిలిచిపోయినవి

కలకత్తా, జన 19

నేటి తెల్లవారుజాము నుండి కలకత్తా, ఆ సమీప ప్రాంతాలలో పొగ మంచు విస్తారం పడుతున్నది. దాని వలన రోడ్డు, నది, విమాన రవాణాలకు అవరోధం ఏర్పడింది.

రాత్రి ఎయిర్ మెయిల్ విమానం కూడ దండం విమానాశ్రయంలో దిగలేక కంకులియాకు తరలించబడింది.

నగరంలో పది గజాలకు మించిన దూరంఎవరికీకనబడకుండా పోయింది. హుగ్లీనదిలో ఏ మీ కనిపించక రవాణాలు నిలిచిపోయినవి.

ఉదయం 9 గంటల ప్రాంతములో మంచు తగ్గుముఖం పట్టింది.

...—

నగర దళిత జాతీయసంఘ ఎన్నికలు

హైదరాబాద్, జన 19

హనుమాన్ వ్యాయామశాల (సుల్తాన్‌బజారు)లో శ్రీ సి- నరసింగరావు (కన్వీనరు) అధ్యక్షతన దళిత జాతీయ సంఘము కార్యకర్తల సమావేశము ఆదివారంనాడు జరుపబడినప్పుడు ఇది వరకున్న దళిత జాతీయ సంఘము (నగర) రద్దుచేయబడి కొత్త ఎన్నికలు జరిగినవి. కొత్తగా ఏర్పడిన నగర దళిత జాతీయ సంఘమునకు ఈ దిగువవారు ఎన్నుకోబడిరి-

సి- ఈశ్వ

భారత దేశంలో బొగ్గు ఉత్పత్తి

కొత్త ఢిల్లీ, జనవరి 19

బొగ్గుఉత్పత్తి విషయంలో ద్విశతి ప్రణాళికా లక్ష్యం 8 కోట్ల టన్నులని నిర్ణయించారు.

అంటే యీ మొత్తం తొలి పంచ వర్ష ప్రణాళికా కాలం ఆఖరుకు సాలు సరి సగటు ఉత్పత్తిఅయిన 3 కోట్ల 80 లక్షల టన్నులకంటె 2 కోట్ల 20లక్షల టన్నులు ఎక్కువ.

ఈ అదనపు ఉత్పత్తి మొత్తంలోఒక కోటి 20 లక్షల టన్నులు ప్రయివేటు రంగంలో ఉత్పత్తి అయింది.

ఇందులో 15 లక్షల టన్నులుఆంధ్ర ప్రదేశ్‌లోని సింగరేణి బొగ్గుగనుల నుంచి ఉత్పత్తి కావాలనీ, మిగిలినది కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి చేయాలనీ నిర్ణయించారు కేంద్రం అధీనంలో 11 బొగ్గు గనులున్నాయి.

ఈ నిర్ణీత లక్ష్యాన్ని సాధించడానికి అనేక కొత్తబొగ్గు గనులను నెలకొల్ప వలసి వచ్చింది పాతవాటిని విస్తృతం చేయవలసి వచ్చింది. ఈ సందర్భంలో 1956 అక్టోబరులో జాతీయబొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ ప్రయివేటు లిమిటెడ్‌ను నెలకొల్పారు. దాని ప్రధాన కార్యాలయం రాంచీలోఉంది.

కోర్బా, కాథారా, గిడీ, సౌండా, సయాల్, కొరియాలలోనూ విశాఖపూర్‌లో కొంతప్రాంతంలోనూబొగ్గు గనుల సర్వే, డ్రిల్లింగు కార్యకలాపాలు దాదాపుగా పూర్తయాయి.

కొత్త బొగ్గు గనుల కవసరమైన యంత్ర పరికరాలలో నూటికి 50 వంతుల మొత్తానికి ఆర్డర్లు యివ్వడం జరిగింది. ఇందులో చెప్పుకోదగిన మొత్తం రావడం, దానిని వివిధ గనులలో అమర్చడం జరుగుతున్నది.

గనులు దుర్గమ ప్రాంతాలలో ఉండడంవల్ల వాటిని కలుపడానికి చిన్న చిన్న రైలు మార్గాలు అవసరమైనాయి. ఇందుకోసం అనేక రైల్వే ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. చంపా, కోర్బాలను కలుపుతూ 25 మైళ్ళుపొడువుగల రైలు మార్గాన్ని నిర్మించారు. మధ్యప్రదేశ్‌లో బిజూరీ కరోంజీలమధ్య 60 మైళ్ళ పొడువుగల కొత్తరైలు మార్గం నిర్మాణంలోఉంది. గిడీ బొగ్గుగనుల కోసం రుఖాటు ధామోదర్ ప్రాంచి మార్గం విస్తరింపచేస్తున్నారు. కథారా, బాఖ్రా, సౌండాలోనిబొగ్గుగనులకోసంరైల్వే సైడింగులు నిర్మిస్తున్నారు. కోర్బా ప్రాంతంలో హస్‌దేవ్ నదిపై రైలు వంతెనను నిర్మిస్తారు.

జూనియర్ సాంకేతిక సిబ్బందికొరత తమ తీర్చడానికి యీ కార్పొరేషన్ గిరిదిహోలో, కూరాసియా, తల్చార్‌లలో శిక్షణ పాఠశాలలను ప్రారంభించింది.

పొగాకు ఉత్పత్తిని గురించి పరిశోధన

భారతీయ కేంద్ర పొగాకు సంఘంలో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 19

భారతీయ కేంద్ర పొగాకు సంఘం మైసూరులో జనవరి 27నుంచి 31వరకు సమావేశం అవుతుంది, భారతీయ వ్యవసాయ పరిశోధనామండలి వ్యవసాయ కమిషనరు డాక్టరు చి-ఎస్-ఉప్పల్, సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. మైసూరు ఆహార, వ్యవసాయ మంత్రి, శ్రీ కె- ఎఫ్- పాటిలు సమావేశాన్ని ప్రారంభిస్తారు. నాణ్యమైన పొగాకు ఉత్పత్తిని అభివృద్ధి పరచడానికి అవలంబించవలసిన మార్గాలు ఉత్తరప్రదేశ్‌లో వాటు పొగాకు పేద్యాన్ని ప్రవేశపెట్టడం, పొగాకు పైరుచేసే ప్రాంతాలను సర్వేచేయించి పొగాకు తెగుళ్ళకు సహజ శత్రువులేవో కనిపెట్టడం మొదలైన విషయాలను గురించి యీసమావేశంలో చర్చ జరుగుతుంది.

ద్వితీయ ప్రణాళిక కింద పాగుతున్న పొగాకు పరిశోధన కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తులో నిర్వహించవలసిన పరిశోధనా, అభివృద్ధి కార్యక్రమాలు హైదరాబాదులో వర్జీనియా పొగాకు పరిశోధనాలయాలను నెలకొల్పడం, రాయలసీమలోపొగాకు పరిశోధనలను నెలకొల్పడం, పొగాకు అట్లాస్ రైతర్ పరిచయం, బిహారులో ప్రయోగాత్మకంగా పొగాకు మార్కెటింగ్ కేంద్రాలను నెలకొల్పడం మొదలైన విషయాలను చర్చసీయాంశ ప్రణాళికలో ఉన్నాయి.

శ్రీరామ భజన సమాజము

సికింద్రాబాద్, జన 19

తేది. 18-1-1959 ఆదివారము నాడు మారెడ్‌పల్లిలోగల సయ్యద్ ఇలాల్ గార్డెన్ శ్రీ హరి గార్డెన్ నివాసులు శ్రీ వై. బి. పాయిరెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై "శ్రీ రామ భజన సమాజము"ను స్థాపించుకొనిరి. ఈ సమాజమునకు శ్రీ శివయ్య అధ్యక్షులు, శ్రీ రాంచందర్ ఉపాధ్యక్షులు, జి. నరసింహా కార్యదర్శి, టి. రాజయ్య సహాయ కార్యదర్శి, పి. నరసింహ కోశాధిపతి, కార్యవర్గ సభ్యులుగా ఇంకొక పన్నెండు మంది ఎన్నికయిరి.

విళంబి సం॥ పుష్య శుద్ధపంచమి శనివారము రా॥ 11-24 రోహిణి పూర్తి రా॥ వ 11-48 మొ: 1-38 వరకు (శాలివాహన శకము: 80-10-1880) 1959 జనవరి 20 మంగళ వారము

నేటిస్థితి

"ఈ యుగములో అవిర్భవించు ఎటువంటి సంఘర్షణయైనను భయానక రూపముదాల్చును. ఎందువల్లననగా మానవుడు పట్టుకొనలేని శస్త్రాస్త్రములు నేడు తయారైయున్నవి. పైగా వాటి పట్టులోనే చిక్కి మానవుడు ఊపిరిసల్పుకొనలేక పోవుచున్నాడు."

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 20

మంగళ వారము

అనంతరామన్ కమిటి ప్రతిపాదనలు

కొంతకాలము క్రింద ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములోని భూమి పన్ను విధానమును పరిశీలించి, సూచనలు గావించుటకొరకు రెవెన్యూ బోర్డు సభ్యులైన అనంతరామన్ గారి అధ్యక్షతన అధికార, అనధికార సభ్యులతో ఒక సంఘమును నియమించియుండెను. గడచిన కొన్ని నెలలలో యీ సంఘము రాష్ట్రములో పర్యటనగావించి, భూమి పన్నుకు సంబంధించిన సమస్యలను పరిశీలించినది. త్వరలోనే యీ సంఘము తన నివేదికను ప్రభుత్వానికి అందజేయగలదని తెలియుచున్నది. ఈ సందర్భమున యీ సంఘము చేయనున్న ప్రతిపాదనలనుగూర్చి పత్రికలలో కొన్ని వార్తలు ప్రకటితమైనవి.

ఆంధ్ర ప్రదేశ్ అంతటను భూమిపన్ను విధానము ఒకే విధముగా లేదు. తెలంగాణములో భూమి పన్ను విధానానికి, ఆంధ్ర జిల్లాల భూమి పన్ను విధానానికి వ్యత్యాసము కలదు. ఆంధ్ర జిల్లాలలో నీటి తీరువ వేరుగాను, భూమి పన్ను వేరుగాను విధింపబడి వసూలు చేయబడుచున్నది. తెలంగాణములో ఆ విధమైన పద్ధతి అనుసరించబడుటలేదు. ఏమాత్రము స్థూలముగా పరిశీలించినప్పటికిని, తెలంగాణములో రైతుమీద పన్నులభారము చాల యెక్కువగా నున్నదని వెల్లడి కాగలదు. ఇప్పటికి నూట యేబది రెండు నూర్ల సంవత్సరాలనుండి తెలంగాణములో రైతు పన్నుల భారముచేత తత్పలితముగా బుణభారముచేత, కృంగి కృశించి పోయినాడు. ఆంధ్ర ప్రదేశ్ యేర్పాటుజరిగి రెండు సంవత్సరాలు గడచిపోయినవి. పూర్వపు హైదరాబాదు రాష్ట్రములోని శాసనాలను, విధానాలను కన్నులు మూసుకొని రద్దుగా వించి, వాని స్థానములో ఈస్టిండియాకంపెనీ కాలమునాటి మద్రాసు శాసనాలను, విధానాలను అవి ఉపయుక్తమైనప్పటికిని కాకపోయినప్పటికిని, అందువలన ప్రజలకు సౌకర్యము కలిగినప్పటికిని, లేకపోయినప్పటికిని అమలు చేయుటలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రదర్శించిన తొందరపాటుతో కూడిన శ్రద్ధలో, యే కొంచెమైనను తొందరపాటులేని శ్రద్ధను తెలంగాణ ప్రాంతములోని పన్నుల బరువును తగ్గించుటకు చూపలేదు. ఈ అనంతరామన్ కమిటి ప్రతిపాదనలవలన తెలంగాణ రైతుకు కొంత బరువు తగ్గినచో యీ ప్రాంతము సౌభాగ్యవంతమగుటకు కొన్ని అవకాశాలు కలుగగలవు.

ఆంధ్ర జిల్లాలలోని భూములతో పోల్చినప్పుడు తెలంగాణ జిల్లాల భూములు సారవంతమైనవి కావని నిస్సందేహముగా చెప్పవచ్చును. నల్లగొండ, వరంగల్, మెదక్ మొదలైన జిల్లాలలో నూర్ల యెకరాలు గల వారుకూడ గోదావరి, కృష్ణా, గుంటూరు మొదలైన ఆంధ్ర జిల్లాలలోని పది యెకరాలు కలిగినవారితో సమానులు కారని నిస్సందేహముగా చెప్పవచ్చును. సరియైన నీటి వనరులులేక, భూములు రాయి రప్పలతో నిండి, సారవంతము కాకపోవుట వలన, మితిమీరిన పన్నుల భారమువలన తెలంగాణ రైతు కుటుంబాలు ఆర్థికముగా యేమాత్రము మంచి పరిస్థితుల్లో లేవు. ఈ సంగతుల నన్నింటిని అనంతరామన్ కమిటీ దృష్టిలో నుంచుకొని ప్రతిపాదనలు చేయగలదని విశ్వసించుచున్నాము.

పత్రికలలో యీ కమిటీ చేయనున్న ప్రతిపాదనల విషయమై కొన్ని వార్తలు వెలువడినవి. ఈ వార్తలు కొంత ఆశాజనకముగానే యున్నవి. అయితే ఇవి కేవలము వార్తలు మాత్రమే. ఇంకను నివేదిక ప్రకటింపబడలేదు. నివేదికపైన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తుది నిర్ణయాలు చేయవలసియుండును. ఈ తుదినిర్ణయాలు యెట్లుండునో చూడవలసియున్నది. మొత్తముమీద నివేదిక ప్రకటింపబడి, నివేదికలోని ప్రతిపాదనలపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఒక నిర్ణయము తీసికొనుటకు కొన్ని నెలలైనను పట్టగలదు. తెలంగాణములోని పరిస్థితులను గమనించి, తెలంగాణ రైతుకు తగిన న్యాయము కలుగునట్లు చూడవలసిన బాధ్యత యీ కమిటీమీదను, ప్రభుత్వముమీదను కలదు.

కాచిగూడా-యాకుత్‌పూరాలలో గుండాల చర్యలు

దుకాణాల దోపిడి సందర్భంగా పోలీసులచే కొందరి అరెస్టు

హైదరాబాద్, జనవరి 19

అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కృష్ణకుమార్ నాయకత్వంలో పోలీస్ జట్టు ఇప్పుడు కాచిగూడా జహనుమా కారక్స్‌యాకుత్‌పూరాప్రాంతాలలో ఉంచబడి ప్రజలలో విశ్వాసాన్ని కలిగిస్తున్నది. ఈనెల 17న సయ్యద్ బిన్ అలి కాహార్ అలిబిన్ అలి అనువారలు మరొక ఇరువదిమందిని తీసుకొని ఫతేయాబ్ ఖాన్ బజార్ చంచల్‌గూడాలోగల సర్దార్ ఖాన్ అను ఆతని సైకిల్ షెడ్డుకాణంపై దాడిచేసి కొంత నగదును ఒక సైకిల్‌ను ఎత్తుకొని వెళ్ళారు. వీరు ఆషాపులోగల వారిని కొట్టడమేకాక మరికొన్ని దుకాణాల లూటీచేశారు. ఈ సమాచారం అందగానే ఒక జమేదార్ కొందరు కానిస్టేబుల్‌లు ఆప్రదేశానికి వెళ్ళగా గుండాలు వారిపై చేయి చేసుకొన్నారు. జమేదార్ సైకిలును కూడా లాగుకొన్నారు. గాయపడిన వారు ముగ్గురు ఆస్పత్రిలో చేర్చబడినారు. ఈ సందర్భంగా పోలీసులు కొందరిని అరెస్టు చేశారు, దర్యాప్తు సాగుచున్నది.

రాష్ట్ర పట్టు పరిశ్రమ అభివృద్ధి అవకాశం

ఖుంగంపల్లిలో కేంద్రానికి పరిశ్రమల మంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జన 18

ఆంధ్రప్రదేశ్‌లో పట్టు పరిశ్రమ అభివృద్ధికి ఎంతో అవకాశంఉందనీ, ప్రతి యేటా యీ పట్టు పరిశ్రమకై రాష్ట్రంలో 5 లక్షలు వెచ్చిస్తున్నామనీ పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నిన్న ఖుంగంపల్లిలో (ఖిమ్మారు వద్ద) పట్టు పరిశ్రమ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. చిత్తూరు, అనంతపూర్ జిల్లాలలో పలువురు రైతులు పట్టు పరిశ్రమకు అలవడి లాభసాటిగా ఉన్నారనీ, ధర్మవరం, ఆర్కూర్, నిడ్దివేట, పెద్దాపురం మున్నగు పట్టు నేత కేంద్రాలకు తగినంత పట్టు సప్లయి చేయడంలో రాష్ట్రీ మ స్వయం సమృద్ధంగా ఉండాలని శ్రీ భగవంతరావు కోరారు.

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా నిర్వహింపబడే అభివృద్ధి కార్యక్రమాలకు దోహదమిచ్చి లాభపడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

పట్టు పరిశ్రమాభివృద్ధి కృషిని పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ డా॥ ఆర్. వి. రావు వివరిస్తూ ప్రతి యేటా లక్ష రూపాయల విలువైన టస్సార్ నిల్కు ఎగుమతి చేయబడుతున్నదనీ, పాఠశాలలలో పట్టు పరిశ్రమను ప్రాతిపదిక పరిశ్రమగా ప్రవేశపెట్టించాలనీ అన్నారు.

మంత్రి బహుమతులు పంచారు.

తరువాత ఆయన ఖిమ్మార్ జేసిక్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన రాత్రే హైదరాబాద్ చేరుకున్నారు.

దేవునిపల్లి యువజన రైతు క్లబ్

షాద్‌నగర్, జనవరి 19

దేవునిపల్లి గ్రామము తాలూకా షాద్‌నగరంలో చేరినది. ఇక్కడ స్థానిక దేవాలయ ఆవరణములో రైతులు యువకులు గ్రామపెద్దలు, గ్రామసేవకులు స్థానిక ఉపాధ్యాయులు మొదలగువారు తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షులు యం-శివరాములు అధ్యక్షతన సమావేశమయి యువజన రైతు క్లబ్ స్థాపనకు తీర్మానించిరి. ఈక్లబ్ గ్రామాభివృద్ధి కొరకు నవీన వ్యవసాయ పరికరాలు సమకూర్చి యువకుల ప్రోత్సహించగలదు. విపాండురంగాచారిగారు ఈ క్లబ్‌వల్ల కలుగు లాభాల వివరించిరి.

ఆ తరువాత యం- శివరాములు గారు క్లబ్‌కు ఎన్నికలు జరిపించిరి. ఈ దిగువ పేర్కొనబడినవారు ఎన్నుకోబడినారు:- మొగులయ్యఅధ్యక్షుడు, వి- వెంటయ్య కార్యదర్శి యం-వెంకటయ్య కోశాధిపతి, యం- నరసింహులు.సభ్యులు:పిల్లిగూడెంపోచయ్య, నరసింహాచారి, కుర్వపేద్ద బాలయ్య.

.....

150 గంటల నిర్విరామ సైక్లింగ్

బొంబాయి, జనవరి 19

150 గంటల నిర్విరామ సైక్లింగ్ చేసిన శాంతిలాల్ చోహాన్‌కు బొంబాయి పబ్లిక్ వర్క్స్ మంత్రి డి- ఎస్ దేశాయి రెండు వేలు బహూకరించారు. బొంబాయి నగర పరిసర ప్రాంతమగు బోరివిల్లిలో ఈతను తన సైక్లింగ్ ప్రదర్శనను చేశాడు.

.....

టిన్కో కార్మికుల వేతనాల హెచ్చింపు

మేనేజిమెంట్ చేరు. 1 కోటి 2 లక్షల అలాట్‌మెంటుకు అంగీకృతి

జెంషెడ్‌పూర్, జనవరి 19

ఐఎన్.టి.యు.సి. కి అనుబంధంగల జాతీయ వర్కర్లయూనియన్ అధ్యక్షులు మెయికేల్ జాన్ గతరాత్రి ఇక్కడ తాతాఉక్కు కర్మాగారపు మేనేజిమెంటు వర్కర్ల వేతన వ్యవస్థను సవరించుటకుగాను రు. 12 కోటి లక్షలమంజూరు చేయుటకు అంగీకరించినదని తెలిపారు. ప్రస్తుత వేతనవ్యవస్థ సవరించబడిన తర్వాత పనివారల వేతనాలలో తగు పెరుగుదల సంభవించగలదు. గడచిన కొన్ని నెలలనుండి ఈనిమిత్తమై కార్మికులసంఘం మేనేజిమెంటుతో సంప్రదిస్తూ ఉన్నది.

అలగ్జాండ్రియాలో షిప్‌యార్డ్ నిర్మాణం

కైరో, జనవరి 19

అలగ్జాండ్రియాలో షిప్ యార్డు నిర్మాణానికి సోవియటు యూనియన్ ఇవ్వనున్న ఆర్థిక సహాయాన్ని గూర్చి ఐక్య అరబ్ రిపబ్లికు మరియు సోవియటు అధికారులమధ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

బెర్లిన్ సమస్యపై సంతృప్తికరమైన ప్రతిపాదనలు రాలేదు

రష్యా తనవైఖరిని స్పష్టపరిచింది, యిక సవరణలు తమవద్ద లేవని మికొయాన్

టెలివిజన్ గోష్ఠిలో రష్యా ఉప ప్రధాని వివరణ

వాషింగ్టన్, జనవరి 19

సోవియటు ఉపప్రధానిమికొయాన్ తన అమెరికా పర్యటనలోని ఆఖరి అంశంగా నేడు పత్రికా విలేఖరుల గోష్ఠి జరిపారు. నిన్న టెలివిజన్ గోష్ఠిలో ప్రశ్నలకు జవాబిస్తూ బెర్లిన్ సమస్యపై సంతృప్తికరమైన ఎట్టిప్రతిపాదనలనూ ప్రెసిడెంటు-ఐసెన్‌హోవర్‌గాని, విదేశాంగమంత్రి డల్లెస్‌గాని చేయలేదన్నారు.

పశ్చిమ బెర్లిన్‌ను సైనికులులేని స్వేచ్ఛానగరం చేయాలనే సోవియటు ప్రతిపాదనసరియైనదనిఆయనన్నారు.

ఈసమస్యనుగురించి చర్చించాలనే కోరిక ఉభయులలోనూ ఉన్నదనిఆయనన్నారు. తానూ చర్చలకు అనుకూలమేనన్నారు. అయితే యిక సోవియటు వైఖరిలో మార్పుండదనీ,అమెరికాయే తన వైఖరిని మార్చుకోవాలనీ భావించవచ్చా? అని ప్రశ్నించగా అది విషయంకాదనీ తమ దగ్గర సవరణలు లేవనీ మికొయాన్ అన్నారు.

పశ్చిమ దేశాలు ఎల్లకాలం పశ్చిమ బెర్లిన్‌ను ఆక్రమించుకొని ఉండాలనుకొంటున్నవని మికొయాన్ అన్నారు.

'బెర్లిన్ వలనఎట్టిప్రయోజనాలనూ పొందాలని మేమూఅనుకోవడంలేదు. ఆనగర అంతర్గత పరిపాలనా వ్యవహారాలలోజోక్యం కలిగించుకోమనిఅన్నిదేశాలూ గ్యారంటీ యివ్వాలని కోరుతున్నాం' అని ఆయనన్నారు.

"పరోక్ష దురాక్రమణ,యుద్ధాన్ని నివారించాలని మేము కోరుతున్నాం. తూర్పు బెర్లిన్ తూర్పు జర్మనికి రాజధాని అయినందున దానిని పశ్చిమ బెర్లిన్‌వలె చూడరాదని ఆయన న్నారు.

"ఈ దేశంలో ఏమి జరుగుతుందో చూడాలనే ఆశయంతోనే అమెరికా వచ్చాను. 22 సంవత్సరాల క్రితం యిక్కడికి ఒకసారి వచ్చాను, రైతా సాధించిన విజయాలపట్ల, జనాభా అభివృద్ధిపట్ల కూడా తాము చాలసంతోషిస్తున్నామనిమికొయాన్ అన్నారు.

గంటసేపు జరిగిన టెలివిజన్ ఇంటర్వ్యూలో మికొయన్ చాలా సంతోషంగా ఉన్నారు.

తాను చెప్పిన విషయాలన్నిటినీ సోవియటు అధికార వార్తా సంస్థ "టాస్" విడుదల చేయడంలేదేమి? అని ప్రశ్నించగా "టాస్"వార్తలన్నిటినీ తాను చూడలేదనీ యిక్కడ చెప్పిన వాటిని మళ్ళీ రష్యావెళ్ళిన తరువాత చెబుతాననీ మికొయాన్ అన్నారు.

పశ్చిమ జర్మనీని మళ్ళీ ఆయుధీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జర్మనీ 100 సంవత్సరాలలో వాల్గుయుద్ధాలకు కారణభూతమైనదనీ, బహుళా ఐదోయుద్ధం అయినతరువాత అక్కడ ఏదోలోపం ఉన్నదని మీరే అనుకోవచ్చునని మికొయాన్ అన్నారు.

తూర్పు జర్మనీలో స్వరక్షణకు అవసరమైన కొద్దిపాటి ఆయుధాలేఉన్నవని ఆయనన్నారు, ఉభయ జర్మనీలలోనూ ఆయుధాలను కంట్రోలు చేయాలని సోవియటు యూనియన్ సూచించినదని ఆయనన్నారు.

సోవియటు పత్రికలలోక్రుశ్చేవ్ పైచిమర్శలేవీ రావడంలేదంటే అక్కడ మళ్ళీ "వ్యక్తి ఆరాధన" (నియంతృత్వం) ప్రారంభమైనదనే భావాన్ని ఆయన ఖండించారు.

తనకు అమెరికాలోలభించినస్వేచ్ఛ రష్యాలో వర్యటించే విదేశీయులకు ఉంటుందని మికొయాన్ అన్నారు. "మీ ప్రజలు మారేశానికివచ్చి మంచి స్వాగతాన్ని స్వీకరిస్తున్నారు.మర్యాద చేయడంలో మేము మీతో పోటీపడగలం.

అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ రష్యా వర్యటనకు వెడితే మికొయాన్‌కు యిక్కడ చూపినంత ఆదరణ, పత్రికలలో రేడియోలో స్థానం లభిస్తుందా అని ప్రశ్నించగా అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఎవరైనా రష్యావస్తే చక్కని సన్మానం జరుగుతుందని తాను నిక్సన్‌కు చెప్పానన్నారు.

ఆ ప్రతినిధి ప్రకటనలు సోవియట్ పత్రికలలో ముద్రించబడుతాయి. రేడియో, టెలివిజన్‌లలో ప్రసారమవుతాయి. అయితే యిక్కడవలె అట్టివారి కార్యకలాపాలు ప్రచురించబడక పోవచ్చునన్నారు. "మాకు అంతమంది ఫొటోగ్రాఫర్లు లేరు" అని నవ్వుతూ అన్నారు.

మికొయాన్ రష్యన్ భాషలో సమాధాన చివ్వగా ఆయన దుబాసీ ఓలెగ్ ఇంగ్లీషులోనికి అనువదించారు.

ఆయన ఇంటర్వ్యూ సందర్భంలో చాల తేలిగ్గా కనిపించారు. ఒకసారి చేతిరుమాలుతో నుదురుతుడుచుకొన్నారు. ఈ ప్రశ్నలకు చెమట పట్టలేదనీ, లైట్లవలన పట్టిందనీ ఆయన న్నారు.

ముందుగా మికొయాన్ యిలా అన్నారు: "ప్రశ్నలంటే నేను భయపడను. వాటిని అడగడానికి మీరు భయపడరని ఆశిస్తున్నాను."

టెలివిజన్ ఇంటర్వ్యూ అనంతరం స్టూడియో అంతా ఆయనకు చూపగా సాంకేతిక నిపుణులు తదితరులతో కరచాలనంచేశారు. 'న్యూయార్క్టైమ్స్' రష్యా నిపుణుడు హారిస్కాట్టనుఉద్దేశించి "మీరు వ్రాస్తున్నది యీమధ్య క్రమంగానే ఉంటున్నది-నేనెప్పుడూ మీరు వ్రాసేది చదువుతాను గనుక జాగ్రత్తగా ఉండాలి"అన్నారు-"

.....

తాండూర్ క్వారీ కార్మికుల సమ్మె

వేతనాలు బోనసు హెచ్చింపుకు

హైదరాబాద్, జనవరి 18

తమ వేతనాలు మరియు బోనసులో హెచ్చింపును కోరుతూ తాండూర్ నావంగిలోని దాదాపు 5వేల క్వారీ కార్మికులు సమ్మెను ప్రారంభించారు.

ఒక నెలక్రితమే మేనేజిమెంటుకు సమ్మె నోటీసులు ఇవ్వబడినవి. 1954 సంవత్సరపు కనీస వేతన చట్టాన్ని అనుసరించి తమకు వేతనాల ఇవ్వడం లేదని కార్మికులు అంటున్నారు.

చిన్నతరహా పరిశ్రమలు

దేశానికి అతిముఖ్యమని శ్రీ మనుభాయ్ షా

రాజ్‌కోట్, జనవరి 19

దేశ ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికాభ్యుదయానికి చిన్నతరహా పరిశ్రమలు అతికీలకమైనవి. ఇవి సహజమూ వాస్తవమైన రీతిలో దేశాభివృద్ధిని సాధించుటకు తోడ్పడగలవు అని కేంద్ర పరిశ్రమల మంత్రి మనుభాయ్‌షా పేర్కొన్నారు.

ఇక్కడ వీరు పారిశ్రామికఎస్టేటులో పోకచెక్కల పరిశ్రమకు ప్రారంభోత్సవం చేశారు. చిన్నతరహా పరిశ్రమలకై రెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడిన రెండువందల కోట్లరూపాయలు పూర్తిగా వినియోగించుకొనబడుచున్నవని వీరన్నారు. మూడవ ప్రణాళిక దీనికన్నా ఎక్కువ పారిశ్రామికాభ్యుదయానికి దోహదం ఇవ్వగలదని ఆశించారు. కైరా చిన్నతరహా పరిశ్రమల ప్రాతిపదికపైనే శీఘ్రగతిన అభివృద్ధిని పూరించుకొన్నదని శ్రీ షా వివరించారు.

సరిగా క్షౌరం చేయనందుకు అసువుల పోగొట్టుకొన్న మంగలి

కలకత్తా, జనవరి 19.

ఇక్కడ బారాప్రాంతంలో ఒక మంగలి క్షౌరం చేయించుకొనడానికి వచ్చిన ఒకవ్యక్తికి సరిగా కొరగక మిసాల తప్పుగా కత్తిరించినందుకు తన అసువుల కోల్పోవలసివచ్చినది. క్షౌరం సరిగా చేయలేదన్న కారణాన మంగలికి ఆవ్యక్తి పైసలు ఇవ్వ నిరాకరించాడు. మంగలికి అతనికి జాగ్ వివాదం జరిగి ఉభయులు చేయి చేయి చేసుకొన్నారు. ఆ సందర్భంగా మంగలి పొత్తికడుపులో తగిలిన తన్నువల్ల విలవిల తన్నుకొని ప్రాణం వదిలాడు. పోలీసులు ఆవ్యక్తిని అరెస్టుచేశారు.

హైద్రాబాద్‌లో తక్కువ వ్యయంతో ఫిల్ము నిర్మాణం

ఇక ముందు ఎక్కువ చలన చిత్రాలు ఆంధ్రప్రదేశ్ రాజధానిలో నిర్మించబడేఅవకాశం

[మా స్టాఫ్ విలేఖరి]

హైదరాబాద్, జన 19

హైదరాబాద్ నగరములో ఏర్పాటు చేయబడిన ఫిల్ముస్టూడియోలో చలనచిత్రాల నిర్మాణ వ్యయం మద్రాసు స్టూడియోలలో కంటె చాల తక్కువ అవుతుందని డైరెక్టర్ శ్రీ జి. రామినీడు మా విలేఖరికి చెప్పారు.

కాలుషీటుకు మద్రాసు స్టూడియోలో రు. 500 తీసుకొంటేఇక్కడ రు. 200 మాత్రమే తీసుకొంటారనీ, దీనివలన మొత్తం ఫిల్ము నిర్మాణ వ్యయం యిక్కడ చాల తక్కువగుతుందనీ ఆయనన్నారు. అదిగాక మద్రాసు నుండి యిక్కడికి వచ్చిన తారలు ఒక్క ఫిల్ములోనే కేంద్రీకరించడంవలన షూటింగ్ త్వరితగతిని జరిగిపోతుందని కూడ ఆయనన్నారు. మద్రాసులో అయితే ఒకోసారి సెట్స్ నిర్మాణం పూర్తయిన తరువాతకూడ తారలకు వేరే చిత్రాలలో పని ఉండటంవలన అవన్నీ వ్యర్థం కావడము జరుగుతుంటుందని ఆయనన్నారు.

ఈఅవకాశాన్ని వినియోగించుకొని చాల మంది నిర్మాతలు యిక ముందు హైద్రాబాద్‌లోనే తమ ఫిల్ముల్ని నిర్మించుకోడానికి నిర్ణయించుకోవచ్చునని ఆశించబడుతున్నది.

హైదరాబాద్ నగరంలో సారథీ స్టూడియో అమీర్‌పేటలో గతసంవత్సరం నెలకొల్పబడటం పాఠకులకు విదితమే. ఆస్టూడియోలో యిప్పటికి "మాయింటిమహాలక్ష్మి" అనే నవశక్తి ఫిల్ముతారి తొలిచిత్రం పూర్తయింది. ఈ చిత్రం ఫిబ్రవరి నెలలో విడుదల అవుతుందట అదే హైదరాబాద్ నగరంలో నిర్మించబడిన తొలి చిత్రము కాగలదు.

ఏవో రాజకీయాలు ఉంటూనే ఉంటాయనీ అయినా అందులో చాలవరకూ బాగానే పని చేస్తున్నవనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఏర్పడిన తరువాత కొందరు ఎం.ఎల్.సి. లు తమ ప్రాంతాలలోని ఎం.ఎల్.ఏ. లకు పోటీగా పనిచేయడం, సహకార సంఘాల స్థాపన విషయములో కూడ యీ వివాదాలు తలెత్తడం జరుగుతున్నదని తెలుస్తున్నది. ఒక శాఖాకు ఒక సంఘం ఏర్పడాలని ఒక శాసనసభ్యుడు ప్రతిపాదిస్తే, అందులో కొన్ని ప్రాంతాలకే వర్తించేటట్లు సంఘం ఏర్పడాలని శాసనమండలి సభ్యుడొకరు ప్రతిపాదించడం, అట్టి వివాదవాతావరణంలోనే సహకార సంఘం ఏర్పడటంవలన అది ప్రశాంతంగా సమర్థవంతంగా పనిచేస్తుందా అని ప్రశ్నించగా ఎన్ని సంఘాలయినా ఏర్పడవచ్చునని, రాజకీయాలకు సంబంధించిన వివాదాలు ఎక్కడైనా ఉంటాయని రిజిస్ట్రార్ అన్నారు.

ఇట్టి వివాదాలు లేకుండా సంఘాలు ఏర్పడటం వాంఛనీయమని సహకార మంత్రి శ్రీ మెహ్దీనవాజ్ జంగ్ అన్నారు.

సహకార రంగంలో రాజకీయాలు ప్రవేశించకుండా రాజకీయప్రమేయం లేనిరీతిగా సంఘాలు ఏర్పాటు చేయబడితే అవి మరింత ఉపయోగకరంగా ఉంటాయి గనుకయీవిషయమైఆయా ప్రాంతాల నాయకులలో తలెత్తే వివాదాలను సమన్వయ పర్చడానికి నాయకులు ప్రయత్నించడం వాంఛనీయం.

రాజకీయాలకు లోనవని సహకార సంఘాలు

ఏవైనా ఉన్నవా? అని సహకార సంఘాల రిజిస్ట్రార్ ప్రశ్న

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ విశ్వనాథశాస్త్రి నేడు మా విలేఖరితో మాట్లాడుతూ రాజకీయ వివాదాలకు లోనవని సహకార సంఘం ఎక్కడయినా ఉన్నదా అని ప్రశ్నించారు? అన్నిసంఘాలలో ఉత్తర ప్రాంతీయ మండలానికి పోలీసు రిజర్వు దళం

ప్రతిపాదనకు ఆమోదం

కైపూర్, జనవరి 19

ఉత్తర ప్రాంతీయ మండల నాగ్గవ సమావేశంలో ఈ మండలానికి సమష్టి పోలీస్ రిజర్వు దళాన్ని ఏర్పరచే ప్రతిపాదనకు సూత్రప్రాయంగా అంగీకారం కుదిరినది. ఇతర ప్రాంతీయ మండలములు అనుసరించిన విధానాన్ని బట్టి ఈ మండలంగూడా ఈ పోలీసు రిజర్వు దళపు స్కీము వివరాలు రూపొందించుకొనగలదు.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ శాసనం వ్యవహారాలు

1958 డిసెంబరు నెల వివరాలు

మద్రాసు, జనవరి 19

1958డిసెంబరులోఆంధ్రప్రదేశ్‌లో పదిలక్షల రూపాయల అనుమతించబడిన మూలధనంతో రెండుప్రైవేటు కంపెనీలు రిజిష్టరయ్యాయి. రెండు కంపెనీలు రద్దయ్యాయి. ఎనిమిదిప్రైవేటు కంపెనీల పేర్లను రిజిస్టరులో నుంచి కొట్టివేశారు. ఒకపబ్లిక్ కంపెనీ పేరు మార్చుకుంది.

వార్షికనివేదికలనూ,ఆయవ్యయపట్టికలప్రతులనూ దాఖలుపరచలేదంటూ రెండు ప్రైవేటుకంపెనీలపైనా,

నవీన రకముల అందమైన చీరలు
ఫైషన్స్
పార్కులేన్(ఫోన్:6258)సికింద్రాబాద్
FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258

మీదృష్టిని కాపాడుకోండి
మా ప్రఖ్యాతి వహించిన
సుర్మా అద్దముల ఉపయోగించండి.
రిజిస్టర్డు ట్రేడ్ మార్కు
లభించు చోటు:-
దాతు మంజి పద్మశ్రీ సుర్మావాల
(నూరు సంవత్సరముల క్రితము బుధిమాయచే స్థాపించబడినది)
78, సామ్యుల్ వీధి. డోంగ్రి, పాలగల్లి, బొంబాయి- 9.
మా రిజిస్టర్డు లేబిల్ పై గల ట్రేడ్‌మార్క్ మరియు పేరును జాగ్రతగా పరీక్షించి
పై అడ్రసునందు సోమవారములు మరియు గురువారములు ఉ॥ 10-0 గం॥ నుండి 11-0 గం॥ వరకు అనుభవజ్ఞులైన కంటి నిపుణులచే ఉచితముగా పరీక్షించబడును,
దేశమంతటా ఆర్డర్లు వి. పి. పి. ద్వారా సప్లయి చేయబడును.
వివిధ రకముల కంటి జబ్బులకు సుర్మాన్ తులము 1 కి రు. 1 -నుండి రు. 100 లోపు కలిగి యున్నాము.
కోరినచో వివరముల జాబితా పంపగలము.
కాలిన పుండ్లకు ఆయింట్ మెంట్ పండ్లపొడి, కజల్ కూడా దొరుకును.
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము, హైదరాబాద్‌లో గాంధీగేటువద్దగల మా స్టాల్ నెం. 61 కి దయచేయండి.
(Saba)

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, జనవరి 21

ఉ॥ 6-30సుప్రభాత్ [భ-], 6-35 కార్యక్రమవివరణ,6-40 భక్తిరంజని, 7-00 తె-వా. 7-15 మారెళ్ళ కేశవ రావు: వయొలిన్ (ఎ.భ), 7-45 సంగీత శిక్షణ,8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీసంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 1

10-25 క్రికెట్ కామెంటరీ

మ॥ 12-30 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-00 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి కిలే) 1-30 శాస్త్రీయ సంగీతము (భ), 1-50 తె-వా, 2-00సారంగి: నిలయవిద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 సారంగి: నిలయ విద్వాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి కిలే) 3-30 విరామ సంగీతం 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 క్రికెట్ కామెంటరీ 5.05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్ 7-30 కవి పండిత పోషణ ప్రసంగము (మద్రాస్ నుండి కిలే), 7-40 విరామ సంగీతము 7-45 అంతర్జాతీయ వ్యవహారాల సమీక్ష 7-55 విరామసంగీతము [భ], 8-00 ఆనంతం (నాటిక) రచన: గొల్లపూడి మారుతిరావు, 8-30 ఆంగ్లంలో ప్రసంగము 8-50 సుగమ్‌సంగీత్(ఎ భ) 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సంగీత సంచిక (విజయవాడ నుండి కిలే) 10-15 బొంబాయ్ నుండి రిజ 11-00 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.88మీ (9720 కిలోసై)

మ॥ 10-25 హైదరాబాద్ ఎ వలె. 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 క్రికెట్ కామెంటరీ 3-00 హైదరాబాద్ ఎ వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30హైదరాబాద్ ఎ వలె 9-15 లలితసంగీత్ 9-30హైదరాబాద్ ఎ వలె, 11-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 మారెళ్ళ కేశవ రావు వయొలిన్ [ఎ. భ], (హైదరాబాద్‌నుండి కిలే) 7.45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-25 క్రికెట్ కామెంటరీ, (మద్రాస్‌నుండి కిలే) 12-30 కొమాండూరి కృష్ణ మాచారి: వయొలిన్ 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 జాతికాయాయ్ [భ]. 1-40 వాద్యసంగీతం 1-50 తె-వా, 2-00 క్రికెట్ కామెంటరీ 3-00 మాధ్యమిక పాఠశాలవిద్యార్థులకు, 3-30 శ్రోతలు కోరిన పాటలు 3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 క్రికెట్ కామెంటరీ 5-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 మద్రాస్ బి వలె 7-40 ఫిల్మ్ సంగీతం (భ), 8-00 హైదరాబాద్ ఎ వలె 8-30 జాతీయ ప్రసంగ కార్యక్రమం 8-50 శాస్త్రీయ వాద్య సంగీతము (భ), 9-00 ఆం-వా, 9-15ఎ ఐ.ఆర్. వాద్యబృందము 9-30 'సంగీత సంచిక' 10-15 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇతర ప్రదేశాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్.
ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ 4412.

హైదరాబాదు, జనవరి 19

20 శేర్లు. పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	52-0-0 53-0-0
వెంపర్లు కొ॥	54-0-0 55-10-0
సాంబర్లు పా॥	66-0-0 68-0-0
కొత్తసాంబార్లు	54-4-0 57-4-0
కూళలు	30-0-0 32-0-0
వరంగల్ సాం॥ పా	68-0-0 72-12-0
కందులుపెద్దవి కొ॥	68-0-0 69-0-0
కందులుచిన్నవి కొ॥	65-0-0 66-0-0
మినుములు	55-0-0 60-0-0
సెనగలు కొ॥	65-0-0 66-8-0
బెల్లం	39-0-0 45-0-0
పెసర్లు కొ॥	60-0-0 65-0-0
తెల్లతొన్నలు	40-0-0 43-0-0
పచ్చతొన్నలు	38-0-0 38-8-0
మిరపకాయలు	90-0-0 181-0-0
పసుపు	50-0-0 55-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0 28-0-0
చింతపండు కొ॥	74-0-0 76-0-0
నల్ల వులువలు	33-8-0 34-0-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
సద్దలు	40-0-0 42-0-0
బోధన్ చక్కెర (పం॥ 18)	
పెద్ద కందిపప్పు	93-0-0 94-0-0
చిన్న కందిపప్పు	88-0-0 89-0-0
పెసగపప్పు	85-0-0
పెసరపప్పు	85-0-0 88-0-0
మినుపపప్పు	72-0-0 74-0-0
లంకపిండి	74-0-0 75--0
ఆముదాలు	61-18-0
ఇలాతికాయ చి॥	
యెర్రనువ్వులు	88-0-0 90-0-0
యెర్రబొబ్బర్లు	

12 శేర్ల

అల్లం	4-0-0 4-4-0
యెల్లిగడ్డ	14-8-0 15-0-0
పల్కునూనె	16-4-0
అలుగడ్డలు	3-12-0 3-14-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును

మాస్కోకు ఈనెల 21న నంబూద్రిపాద్ ప్రయాణం

సోవియట్ కమ్యూనిస్టుపార్టి మహాసభలందు పాల్గొనడానికి

మద్రాస్, జన 19

రష్యా మరియు యూరోప్‌లోని ఇతర సోషలిస్టు దేశాలనుండి భారత దేశానికి ఆదనంగా ఆర్థిక సాంకేతిక సహాయాల సాధించుటకు తాము తమ రష్యా పర్యటనలో కృషిచేయగలమని కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇ- ఎమ్-ఎస్- నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

త్రివేంద్రమ్‌నుండి ఇక్కడికి వచ్చిన నంబూద్రిపాద్ కొద్ది సేపుఆగి ఢిల్లికి వెళ్ళిపోయినారు. ఢిల్లినుండి మాస్కోకు ఈ నెల 21వ తేదీన బయలుదేరగలరు. అక్కడ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలందు పాల్గొనగలరు. రష్యాకు నంబూద్రిపాద్ వెళ్ళడం ఇదే తొలిసారి. వీరు 1956లో చైనా వెళ్ళారు. తాము ఒక్క కేరళ రాష్ట్రానికి ఆర్థిక సహాయాన్ని సంపాదించేందుకు ప్రయత్నించమని ఏ సహాయమైనా పూర్తి దేశానికి కేంద్ర ప్రభుత్వంనుండి లభించవలసి ఉంటుందని నంబూద్రి తెలిపారు.

ఓకినావా దీవులు

జపాన్ కైవసం చేయాలని అభ్యర్థన

నాహా, జనవరి 18

ఓకినావాదీవుల యునైటెడ్ స్టేట్సు జపాన్‌కు తిరిగి అప్పగించాలని కోరుతూ దాదాపు 2వేల ఓకినావాద్వీపవాసులు నేడు ప్రదర్శనల జరిపారు. ఆటమిక్ హైడ్రోజన్ బాంబుల పాటవ పరీక్షలకు వీరువ్యతిరేకతను తెలిపారు.

డ్యూకు ఆఫ్ ఎడింబరో

జనవరి 21నుంచి భారతదేశంలో 14 రోజుల పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 19

డ్యూకు ఆఫ్ ఎడింబరోపధ్నాలుగు రోజులు భారతదేశం పర్యటించే నిమిత్తం జనవరి 21 వ తేదీన న్యూఢిల్లికి రానున్నారు. భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆయనకు స్వాగతంయిస్తారు.

న్యూఢిల్లీలో దిగిన వెనువెంటనే ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయములో జరుగుతున్న విజ్ఞాన మహాసభకు హాజరవుతారు. ఆరోజున ఆమహాసభ నందర్భంలో ఏర్పాటుచేసిన యితర కార్యక్రమాలలో పాల్గొంటారు.

మరునాడుదయం ఆయన రాజఘాటును దర్శిస్తారు. ఆతర్వాత ఢిల్లీవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన ప్రత్యేక స్నాతకోత్సవానికి హాజరై డాక్టర్ ఆఫ్ లెటర్సు డిగ్రీని స్వీకరించి, ఆతర్వాత రాష్ట్రపతితో విందారగిస్తారు.

జనవరి 23 న బయలుదేరి ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, భాక్రా నంగల్ ఆనకట్టలను దర్శించి 24 సాయంత్రము ఢిల్లికి తిరిగివస్తారు జనవరి 26 న రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలను తిలకించి బ్రిటిషు హైకమీషనరు ఏర్పాటుచేసే స్వాగత సభలో పాల్గొంటారు. రాష్ట్రపతి ఏర్పాటుచేసే రిపబ్లిక్ దినోత్సవ స్వాగత సభకు హాజరై తర్వాత ఇండియా-1958 జాతీయ ప్రదర్శనాన్ని చూస్తారు.

జనవరి 28 ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరి అహమ్మదాబాద్, బొంబాయి, బెంగుళూరు, కలకత్తా, దుర్గాపూర్, జంషెడ్‌పూర్‌లను దర్శిస్తారు

ఆయన మద్రాసు పర్యటన నందర్భంలో తోళ్ళ పరిశోధనా సంస్థనూ, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని దర్శిస్తారు. మహాబలిపురం కూడా వెడతారు- ఫిబ్రవరి 2 వ తేదీన మద్రాసు నుంచి కలకత్తాకు వెళ్ళి దుర్గాపూర్ జంషెడ్‌పూరులనుచూచి ఫిబ్రవరి 4న ఢాకాకు బయలుదేరతారు.

సిలోన్‌కు టిటో ప్రయాణం

మద్రాసులో ఘనమైన వీడ్కోలు

మద్రాసు, జనవరి 19

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, శ్రీమతి టిటో తదితరులు నేడిక్కడనుండి టిటో స్వంత నౌకలో సిలోన్‌కు బయలుదేరి వెళ్ళిపోయారు.

వారు నౌక ఎక్కేముందు మద్రాసులో తమ కివ్వబడిన హృదయపూర్వకమైన వీడ్కోలు వారి హృదయాల్ని కదిలించినది. వారు కొంత సేపు ఓడపైభాగంలో నిలబడి అక్కడ చేరిన వేలాది ప్రజల శుభాకాంక్షలకు చేతులు ఊపుతూసమాధానంచెప్పారు.

శ్రీమతిటిటో భారత మహిళలకు యుగోస్లావియా మహిళల తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షల్ని అందజేస్తూ "మీ దేశ అభివృద్ధిలో మీకృషి విజయవంతం అవుతుందని ఆశిస్తున్నాను. ఈదేశ పర్యటనలోని విశేషాల్ని ఎన్నటికీ మరవలేను" అని విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ రెండు బుగ్గలపై ముద్దుపెట్టుకొన్న తరువాత అన్నది.

రాష్ట్రగవర్నర్ శ్రీవిష్ణురాంమెధి ముఖ్యమంత్రి శ్రీకామరాజ్ మార్షల్ టిటో వారివీడ్కోలునాన్ని స్వీకరించిన తరువాత ఆయనకు పూలమాలలు వేశారు. మళ్ళీ మాదేశానికి రండి అని వారు కోరగా "మళ్ళీ రావడానికి ప్రయత్నిస్తాను" అని టిటో అన్నారు.

నిన్న మధురైనుండి ప్రత్యేక రైలులో యాత్రాకేంద్రం తిరుచిరాపల్లి వెళ్ళిన టిటోకు అక్కడి ప్రజలు ఘనస్వాగత మిచ్చారు. మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానంచేసింది. శ్రీమతి లక్ష్మీమేనన్, మద్రాస్ మంత్రి శ్రీ భక్తవత్సలం ఆమెవెంట ఉన్నారు.

అద్భుతమైన ఏడవ వారము
Cecil B DeMille's
THE TEN COMMANDMENTS
ది టెన్ కమాండ్‌మెంట్స్
(పంచరంగుల చిత్రము)
PLAZA - ప్లాజా
Secunderabad, సికింద్రాబాద్.
ఫోన్: 6555.
నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-15 గం॥

రేపు 6-0 గం॥ నుండి గొప్ప విడుదల.
విజయా వారి
"మాయా బజార్"
(పూర్తి పంచరంగుల చిత్రము) (తెలుగు)
తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు.
ప్యారడైజ్ - సికింద్రాబాద్.
(Trupix)

8 వ మహత్తర వారం
భాస్కర్ ప్రొడక్షన్స్ వారి
పార్వతీకల్యాణం
సాగర్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు:- 6-0, 9-30 గం॥
మరియు మార్కండేయ- వరంగల్.
ఫిమ్రియా విడుదల.
(Trupix)

పసందైన 10 వ సంయుక్త వారము
వినోదముగా కాలక్షేపము చేయుటకు సాటిలేని మేటి చిత్రము.
జయంతీ వారి
పెళ్లినాటి ప్రమాణాలు
[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి. యస్. వి. రంగారావు,
దీపక్ మహల్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి - వరంగల్.
నేడు 2 ఆటలు: 6-0 & 9-15 గం॥
(Cima) నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
కె. ఎస్. ఫిలిమ్స్
చల్ తీ కా నామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా, అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, సజ్జన్, ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.
అశోక్ & మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
(Trupix) విజయవిడుదల.

ఈ చీరలన్నీ అమ్ముడుపోయినవి — మంచి ధరలకు కూడా
ఎందువల్లనంటే, అవి డీలర్లకు టివిఎస్ ధర్మమా అని సకాలంలో అందినవి
చీరల అమ్మకం, ఇతర అనేక సరుకులవలెనే, అవి మీ డీలర్లకు సకాలంలో అందే ఏర్పాటుమీద ఆధారపడి ఉంటుంది. మీ సరుకు లభ్యం కాకపోతే, కొనుగోలుదార్లు, దానికి ప్రత్యామ్నాయంగా మరొక సరుకును కొనుక్కుంటారు. అందువల్లనే, హెచ్చుమంది వ్యాపారస్తులు తమ సరుకులు రవాణా చేయడానికి టి.వి.ఎస్. రోడ్‌వేస్ వినియోగించుకుంటున్నారు.
టివిఎస్ వారి సాటిలేని సౌకర్యాలు:
టివిఎస్ లారీలు నిర్ణయించిన వేళల ప్రకారం నడుస్తాయి. మీ సరుకులకు గిరాకీ అధికంగా ఉన్నప్పుడే అవి డీలర్లకు అందుతాయని మీరు రూఢిపరుచుకోవచ్చును.
మీరు స్టాకులు ఎక్కువగా పెట్టుకొనవసరంలేదు. వడ్డీ అదా అవుతుంది. గిడ్డంగిలో స్థలం కలిసివస్తుంది.
టి.వి.ఎస్. వారి రవాణా పద్ధతి ఒక్కటే దక్షిణ ఇండియాలో అంతటా అల్లివిల్లిగా అల్లుకొని వ్యాపించి ఉన్నది. ముఖ్యమైన రాష్ట్ర రహదారులు, నర్సీపట్టు నడుస్తున్నవి.
వీటిలో ఆరితేర్చిన యంత్రాయిత్రి క్రింద, సరుకులు ఎక్కించడం, దించడం అనుభవంగల సిబ్బందిచే జరుగుతుంటుంది. దొంగతనాలు జరగకుండ, స్టేషన్‌నుంచి బయలుదేరే ముందు, ప్రతి లారీ తాళం వేయబడి ఉంటుంది.
232 స్టేషన్లలో ప్రత్యేకంగా కప్పబడిన సరుకుల గిడ్డంగులున్నాయి. డెలివరీ అయేంతవరకు, సరుకులు ఈ గిడ్డంగులలో ఉంచబడతాయి.
మీ సరుకులు ఒక వాగెన్‌కు సరిపోయేవి ఉంటే, మీరు ప్రత్యేకంగా ఒక టివిఎస్ లారీని అద్దెకు తీసుకొనవచ్చును. మీ సరుకులు మీ ఇంటివద్దనే లారీలో ఎక్కించుకొనబడి, దక్షిణ ఇండియాలో మీరు కోరిన చోట, డెలివరీ చేయబడతాయి.
టివిఎస్
సదరన్ రోడ్‌వేస్
మీ పార్సెలును మేము బిడ్డ మాదిరి మాచుకుంటాము
*నర్సీనుల మార్గాలు తెలిసిన నమ్రతమైన కరవత్రాలకు, వలలకు, ఇతర వివరాలకు వ్రాసి, తెప్పించుకొనండి.
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై

ప్రాచీన జానపద వాఙ్మయ పరిరక్షణ

పూనుకొననిచో జాతీయత ప్రతిష్ఠితం కాజాలదని

డాక్టర్ బి. రామరాజు

గద్వాల, జనవరి 19

గద్వాల ప్రభుత్వోన్నత పాఠశాల వార్షికోత్సవాల సందర్భంగా ఈమధ్య శ్రీ డాక్టరు బి. రామరాజుగారు బాలవాఙ్మయ ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు. ఒకనాడు యీ గద్వాల అఖిలభారత కవులకూ పండితులకూ యాత్రా కేంద్రముగా సారస్వతోపాసకులకు సిరభూమిగా విలసిల్లినదని వివిధ కళాపాండితీ నిష్ణాతులకు నిలయముగా సరస్వతీ మూర్తులకు విహారరంగముగా పేరు పొందినదని వివరించారు. ఆనాటి పండితులు ఆరాజులచే గుర్తింపబడి గౌరవింపబడినారు. కృతులిచ్చినారు. ఆరాజులూ వారినందరినీ గురించి, ఆదరించి పోషించి భారతీయ విజ్ఞాన వికాసానికి సారస్వత శాశ్వత జీవత్వమునకూ దోహదులైనారు. ఆనాడు యీనాడు కానరాదు. ఇక రాబోదు. ఈనాడు ప్రజలు పాలకులు, అందుకే మీముందు నానేర్చుకొన్న తెలుసుకొన్న అంశములను నివేదించుకుంటున్నాను. సామాన్య ప్రజానీకపు సాహిత్యమును గురించి మాత్రమే పరిశీలించుతాను. సామాన్య సర్వజనానికి సంబంధించినదే జానపద సాహిత్యము. జానపద సాహిత్యమంటే పల్లెటూళ్ళ జనముల సాహిత్యము అని పేర్కొన్నారు. శ్రీ రామరాజుగారు ఇంకా ఇలా పేర్కొన్నారు:—

చేలనుదున్నుతూ, చెట్లను కొట్టునూ, గుట్టలను త్రవ్వుతూ బండ్లు తోలుతూ, కలవలుతీస్తూ, రోడ్లను వేస్తూ నిత్యజీవితపు అన్నిపనులనూ చేసుకుంటూనే కలమూ కాగితమూ లేకుండానే, లక్షణశాస్త్రాలూ అలంకార శాస్త్ర నియమాలూ అవసరం లేకుండానే, యతిప్రాస ఛందస్సులకు యత్నించకుండానే వారి హృదయాంతరాళాల్లోనుంచి, ఆయా సందర్భాలలో సద్యస్ఫోరకములుగా స్వయంభువములై ఉద్భవించినదే యీ జానపద వాఙ్మయము. ఇందులో శిష్ట సాహిత్యంలో మాదిరిగానే ఐతిహాసిక, పౌరాణిక, ప్రాపంచిక, సాంఘిక, తాత్విక విషయ ప్రబోధకములైనవన్నీ వున్నవి. శిష్ట వాఙ్మయంవారు చెప్పిన అన్ని రసస్ఫోరకములైన విధానాలూ యిందు గలవు. ఇందులోని వే శిష్టసాహిత్యంలో కొన్ని లోపించినవి అనిననూ అసమంజసము కాదు.

నిగూఢమైన తాత్విక దర్శనాలూ, పురాణముల గర్భితములైన కథాంశాలన్నీ వినుటద్వారా జానపదులు ఆ విషయములనే గేయ రూపకంగా హృదయ కుహరాల్లోనుంచి సృజింపచేసినారు ఈ వాఙ్మయము కృతులనవచ్చును. శ్రవణ మాత్రమున సృజింపబడిన శ్రవణపేయమైన సాహిత్యమే యీ జానపద సాహిత్యము.

ఈ సాహిత్యము వివిధ వర్గీకరణమైనది. ఈ నాటి ఈ సభ విద్యార్థులది. ఇందులో విద్యార్థులూ, వనితలే అధిక సంఖ్యలో అగుపించుచున్నారు. అందువలన వారలకు సంబంధించిన భాగమును గురించి మాత్రమే నివేదించుకుంటాను దీనిని బాలల సాహిత్యం అంటారు. ఈ బాలల సాహిత్యం భారతదేశం మొత్తంలో ఒక్క ఆంధ్ర దేశంలో మాత్రమే బొత్తిగా నిర్లక్ష్యం చేయబడినది. ఇప్పటి విద్యా విధానమూ, సినిమా సంగీతాలు వచ్చిన తర్వాత ఆ సంస్కారాలూ బలిసి విజాతీయ వాసనాదూరులము కాకపోవడంతో మన జాతీయ నాగరికతా సంస్కృతులను మనమే నాశనం చేసుకుంటున్నాము ఈ నాడు పండు బారుచున్న మన తాతయ్యలూ నాయనమ్మల నోళ్ళలో అవి ఇంకా బ్రతికి యున్నవి వారు బ్రతికి యుండగానే వారి హృదయ గవ్వరాల్లో అణగివున్న ఆ అమూల్య వాఙ్మయ సంపదను సేకరించుకొని భద్రపరచుకొని బ్రతికించుకొనడం మన విధ్యుక్త ధర్మాలు జాతీయ భావుకులనిపించుకొనబడుచున్న వారలకిది ప్రధాన కర్తవ్యము.

బాల వాఙ్మయం అనేవరకు చులకనగా భావించబడుచున్నది. అదిగూడా శాస్త్రబద్ధంగానే వున్నదని విన్నవించుకుంటున్నాను. మన ఆడవారు శిశువు జన్మించి వళ్ళు ఆరినది మొదలు తన కాళ్ళపై నిలచి, తన గుడ్డ తాను కుట్టుకొని, తన తిండి తాను తినగలిగి, తనకు తాను ఆలోచించి మాటలాడగలుగువరకు చేసే పోషణలో అడుగడుగునా పాటల రూపములో ఆధ్యాత్మిక ప్రాధాన్యతనూ ఉత్తమ జీవిత విధానములనూ ఆ అమాయక శిశువుల చెవులలో నూరి పోయుచునే వున్నారు. ఈ రహస్యమును ఆవాఙ్మయ పరిశీలనలో ఆర్ద్రా సహృదయతతో కాక తార్కిక కర్కశవాద నాబుద్ధితో పరిశీలించితే అణువు మాత్రముకూడ అర్థంకాదు. కనిపించదు.

భారతీయులు తమ శిశువులను అవతార పురుషులైన రామ కృష్ణ శివకేశవాది నామములూ, గౌరీలక్ష్మీ, భారతీ సరస్వతీ లలితాదేవీల నామకరణం చేయడంలో ఆ శిశువులకు అప్పటినుండే ఆస్తికత్వం హృదయాల్లో అంకురించ గలదని మాత్రమే భావన- పిల్లలు తమతల్లులకు దేవతా మూర్తులుగా కన్పిస్తారు. పిల్లలలాలనలో లాలిపాటల్లో, జోలపాటల్లో దైవ నామస్మరణ చేయడంవలన తమ శిశువులు నిద్రపోవడమూ, తల్లులకు పుణ్యం కలగడమూ అనే ద్వివిధ ప్రయోజనము గర్భితమై ముద్దిన. "జో అచ్యుతానంద యనుచో జో కుందా...." అనే పాటలో తొలుత బ్రహ్మాండాన్ని తొలైగావించి, నాలుగు వేదాలు గొలుసులుగా అమరించి, బలువైన ఫణిరాజు ఆదిశేషుని పాన్పుగాచేసి అందుపైని నారాయణ మూర్తిగా తమ శిశువును లాలిస్తూ ఆ నారాయణ మూర్తిని ఆరాధిస్తున్నారు. ఇందులో ఉపమాన వాసనా పరిమళం గుబాయించుటలేదా? బ్రహ్మాండాన్నే- తమ శిశువొక కారణంగా చూపుతూ తెనుగు తల్లులు జోకొట్టినారుగదా? తమ తమ ఇష్ట దైవతములే తమ పిల్లలుగా భావించి ఆ దేవతల పేర్లతోనే పాటలు పాడుకున్నారు. తెనుగు తల్లులు, తమ పిల్లలు ఆడశిశువులైతే "లాలి బంగరు బొమ్మా లాలి మాయమ్మా... లాలి శీతమ్మా" లాంటి పాటలద్వారా ఆ జగచ్ఛక్తి స్వరూపిణిని ఆరాధించి తరించ గలుగుతున్నారు.

పిల్లలకు యిందులో పదములూ భావములూ అర్థం కాకున్నా ఆనాది మాధుర్యంలోనే సొమ్మసిలి నిద్రపోతున్నారు. ఈ పాటల్లో నిలయనాదములే పిల్లలను ఆకర్షించేవి. ఉగ్గుపాలు పోస్తూ పాడేపాటల్లో ఆ ఉగ్గగిన్నె గంపెల చప్పిడికే ఆ అమాయక శిశువులు గుర్తిస్తారు. అది స్నిగ్ధత్వ పలె వనిచేస్తుంది. తల్లులకు ఆ జాలు రసైకాలజీ తెలుసు. వారేసైకాలజీ పట్టభద్రులైనారు?

పిల్లలకు కదలిక, అంగాంగ కదలికలు- ఉగ్గుబాలతోటే పాటలద్వారా నేర్పబడుచున్నవి. "శారంగం శారంగం తాండవకృష్ణా శారంగం—" అనే పాటలో ప్రతిచరణాంతంలోని 'రంగం' శబ్దమందలిధ్వని వారికి శ్రవణ పేయమై మాటలు రాకున్నా చిట్టి పెదవులను కదలించుట మనంచూస్తున్నాము, ఇలాగానాదం తాళం కదలి కలువరసగా అభ్యాసితములగుచున్నవి.

ఉగ్గుపోసిన పిదప శిశువును తల్లి కాళ్ళమీద కూచోపెట్టుకొని ఒక చేతితో పొట్టనూ ఒకచేతిలో వీపునూ పట్టుకొని ఊపుతూ "ఊగూ ఊగూ గంగెద్దా— ఊగ్గూ పాలా గంగెద్దా—" లాంటి పాటలద్వారా శిశువులకు ఒక విధమైన శారీరక వ్యాయామం కలిగి త్రాగిన ఉగ్గుజీర్ణమగుటకు ఆధారమగుచున్నది. ఆరూపంలోనే దేహపరిశ్రమ బోధన-శిక్షణ గావించబడుచున్నది. చిన్నచిన్నగా మాటలు వస్తూ తప్పటడుగులు చేతులు పట్టుకొని తిన్నగా నడిపించుతూ పాడే పాటలూ వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా వున్నవి. అన్న ప్రాశన అయిన పిదపగుజ్జెనగూడు అని మెత్తగా అన్నంచేసి చేతి బొటనవేలితో ముద్దలను తినిపిస్తారు. చందమామను చూపుతూ గోరు ముద్దలను తినిపిస్తారు. శిష్ట సాహిత్యంలో "చందమామ ఘటిక". అన్నారు దీనినే. అపుడు పాడే "చందమామ రావే జాబిల్లి రావే", పాటలింటూతల్లి పెట్టే గోరుముద్ద తింటూ చిట్టి చేతులు చాచి చందమామను ఆహ్వానించ యత్నిస్తారు ఆ అమాయక శిశువులు. చందమామ తమ వద్దకు వస్తున్నట్లే భావిస్తుంది ఆ అమాయక హృదయం. లేచి నిలబడడం కాస్త వచ్చినపుడు నడక నేర్పడానికి నిలబెట్టి పాడే "వల్లా చేయీ గొల్లాభామా.", అనే పాటలో సముద్రాన్ని మథించడమూ అమృత కలశము పుట్టడమూ మొదలైన భావాలు గర్భితమైయున్నవి. తర్వాత శిశువులకు చక్కిలిగింతలు తగ్గడానికని 'చేతిలో అన్నంపెట్టి- అన్నంలో ఆయని పప్పుపెట్టి పాళం వేసి- అరచేతిలో అరగించి, మోచేతి భావిలో మూతికడుగుకొని, అబ్బయ్య అత్తగారింటికి దోవయేది అంటే యిట్లా పోయి పోయి అంటూ చంకలోకి చేతిని పోనిస్తూ చక్కిలిగింతలు పెట్టుతున్నారు. ఇలా సాధన జరుగుతున్నది. దీనిలో ఆశిశువు భావి గృహస్థాశ్రమ జీవిత ధ్వనిగర్భితమై యున్నది. "నూగులిస్తామే కలు కాస్తావా, పెద్దపులివస్తే భయపడకుంటావా", లాంటి పాటలద్వారా శిశువులకు నిర్భీకత. సాహసం బోధింపబడుచున్నవి.

మన పండుగలూ పర్వదినాలూ కడకు ఏకాదశీ అమావాస్యలూతుదకు తద్దినాలు సైతము మనపురుష సింహాలకు జ్ఞాపకముండని, నిర్లక్ష్యం చేసే దుర్దినాలు దాపురించినా తల్లులే సోదరీ మణులే జ్ఞాపకపరచి ఆచరింప చేస్తున్నారు. మన జాతీయత, మన భారతీయత, పునః ప్రతిష్ఠితం కావాలంటే మన మహిళా లోకమే యీ వాఙ్మయాన్ని పుద్ధరించాలి. మన ప్రాచీన జానపద వాఙ్మయం భద్రపడకుంటే మన భారతీయత అనే మాటలకు అర్థమేవుండదు". —....

వచ్చేనెల మార్షల్ టిటో సిరియా పర్యటన

డెమాస్కస్, జనవరి 19

ప్రస్తుతం భారతదేశాన్ని పర్యటిస్తున్న యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో ఫిబ్రవరి మధ్యలో కొన్నిరోజులపాటు సిరియాను పర్యటించగలరు.

హైదరాబాద్ మేయర్‌కు టిటోచే బంగారు గడియారం కానుక

హైదరాబాద్. జన 18

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నగరానికి తన ఆగమన జ్ఞాపక చిహ్నంగా హైదరాబాద్ మేయర్ శ్రీకృష్ణస్వామిముదిరాజ్‌కు ఒక బంగారుచేతి గడియారం కానుక ఇచ్చాడు. తమను నగరంలో త్రిప్పిన మరిఇద్దరు డ్రైవర్లకుకూడా టిటో బంగారుగడియారాలు బహూకరించాడు.

సమాచారశాఖ స్టాలులో విశేష కార్యక్రమాలు

హైదరాబాద్, జన 19

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని సమాచారశాఖ స్టాలువద్ద నిన్న సాయంత్రం ప్రణాళికా ప్రచారము రంగస్థలికి మంత్రి వి-బి- రాజు ప్రారంభోత్సవము చేశారు.

కృష్ణార్జున సంవాదం, బ్రహ్మంగారి సుద్దులు నిన్నటి కార్యక్రమములో ఉన్నవి.

శాస్త్రసమ్మతమైన ఖచ్చితమైన కంటి చికిత్సకు ఇతర కంటి అవసరాలకు ఆంధ్ర ప్రదేశ్‌లో సుప్రసిద్ధులు

జనతా ఆప్టిషియన్స్

ప్రొప్రయిటరు: ఎస్. ఎమ్. లుఖ్మాన్

నిజాంపాహిరోడ్, ఫోన్ నెం: 5141

వారితో సంప్రదించండి

శాఖ: పాత ప్రదర్శనశాల: సుల్తాన్‌బజార్

హైదరాబాద్ - ఫోన్: నెంబరు 5277

సెంట్రల్ రైల్వే

మెడికల్ డిపార్టుమెంట్-సికింద్రాబాద్ డివిజన్

1-4-1959 నుంచి ప్రారంభించి ఒక సంవత్సరమునకు, మూడు సంవత్సరములకు విడివిడిగా సీల్డు టెండర్లు లాలగూడాలోని సెంట్రల్ రైల్వే హాస్పిటల్‌కు ఆహార సామగ్రి సప్లయికోరకు అనుభవ శాలులైన ప్రభుత్వ ఆస్పత్రుల ఆహార కంట్రాక్టరులనుంచి కోరబడు చున్నవి.

టెండర్లు దాఖలు చేరగోరువారు డివిజనల్ పే మాస్టరు సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారివద్ద మొదటిదఫా ఐ. జి. రు. 2,000 (రెండు వేల రూపాయలు) ధరావతు చెల్లించి అటుపైన కంట్రాక్టు సాలుసరి విలువలో 10 శాతమునకు సమానమైన మొత్తము తిరిగి చేర్చవలసి యుంటుంది. ఇది టెండరు అంగీకరించబడిన పక్షమున చేయదగినది.

30-1-1959 మధ్యాహ్నం గం. 1-00 వరకు టెండర్లు క్రింద సంతకం చేసిన వారిచే తీసికొనబడును.

పూర్తి సమాచారము, టైపు చేయబడిన టెండరు ఫారములు డి-ఎమ్-ఓ గారి ఆఫీసు సెంట్రల్ రైల్వే హాస్పిటల్ లాలగూడా నుంచి పొందవచ్చును.

ఎఫ్. ఎల్. జైన్

డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1)

లాలగూడా తేది 19-1-1959

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనిన పనికై నిర్ణీత ఫారములపై టెండర్లు 29-1-1959నాడు మధ్యాహ్నం 1 గంటవరకు స్వీకరించబడుతాయి.

పనివివరాలు	ఖర్చు అంచనా	ఎర్నెస్టు మనీ
డోర్నకల్ - లోకోషెడ్‌కు ప్రతిపాదిత రిమోడలింగ్	రు. 140870/-	రు. 8500/-

ఇతర వివరాలు రు. 2 చెల్లించితే టెండరు ఫారాలు డివిజనల్ సూపరింటెండెంట్, (ఇంజనీరింగ్ బ్రాంచి), సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదునుండి కార్యాలయం పనిచేసే దినాల్లో 28-1-1959 వరకు మధ్యాహ్నం 1 గంటదాకా లభించగలవు.

23-1-59 శుక్రవారము విడుదల

ప్రజలకోరికపై మళ్ళీ ఒక సారి వచ్చుచున్నది.

శోభనాచల పిక్చర్స్ వారి

"కీలుగుఱ్ఱం"

తా॥ అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి.

సాగర్ - హైదరాబాద్.

(Trupix)

లైట్ హౌసెస్ మరియు లైట్ షిప్పుల డిపార్టుమెంటు

ఆంధ్ర ప్రదేశ్ విశాఖపట్నం, డాల్ఫిన్స్ నోస్ లైట్ హౌస్ వద్ద ఫౌండేషనుల నిర్మాణముకొరకు బిల్డింగ్ కంట్రాక్టర్ల నుండి ఫారాన్యతుని తరపున నిర్ణీత ఫారములలో టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు హెడ్ లైట్ కీపర్ డాల్ఫిన్స్ నోస్ లైట్ హౌస్ విశాఖపట్నం వారినుండి సెట్టుకు రు. 3/-చెల్లించి పొందవచ్చును. టెండరు డైరెక్టర్ ఆఫ్ లైట్ హౌసెస్ & లైట్ షిప్స్, కలకత్తా లైట్ హౌస్ డిస్ట్రిక్టు, 6, ఛాపెల్ రోడ్ హేస్టింగ్స్ కలకత్తా- 22 వారికి 2-2-1959 సా॥ 4-0 గం॥ వరకు అందజేయవలెను. అంచనా మొత్తము రు 11,500/- చెల్లించవలసిన డిపాజిట్ పైకం రు.265/-

DA- 67 (6)

భారత ప్రభుత్వము

ఆహార & వ్యవసాయ మంత్రాంగము

స్టోరేజ్- 1/పి & 6/2254/59/A - సదరన్ రీజన్, మద్రాసులోదిగువ డిపోలవద్దమామూలు స్టోరేజిలో చెడిపోయిన ఆహార ధాన్యముల అమ్మకము నిర్వహించుటకుగాను ఖారతాధ్యక్షుని తరపున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు రీజనల్ డైరెక్టర్, (ఆహార) సదరన్ రీజన్ మంగళవిలాస్, నెం. 20, లజ్ అవెన్యు మైలాపూర్, మద్రాసు-4 వారికి 5-2-1959 సా॥ 4-0 గంలోపు అందజేయవలెను. టెండరు ఫారములు(మార్చుటకు వీలులేదు) నగదు రు. 5/- (వాపసు ఇవ్వబడదు) చెల్లించిన పైకార్యాలయము నుండి పొందవచ్చును. రసీదుపొంది అట్టి దానిని టెండరు వెంట జతపరచవలెను. లేని టెండర్లు విచారించబడవు. మద్రాసు హార్బర్ గోడౌనులు, అవాడి, కడలూరు, తిరుచి, హైదరాబాద్, వైజాగ్, కొచ్చిన్, కోళికోడి, త్రివేండ్రం, క్విలన్, మైసూర్, కోలార్‌గోల్డ్ ఫీల్డు, సెల్గామ్ మరియు విజాపూర్.

DA-540 (32)

ప్రకటన

చిక్కడపల్లిలో మున్సిపల్ నం. 1-8-848 గల ఇంటిని మహమ్మద్ మహబూబ్, కంట్రాక్టర్, లేగంబజారు (తండ్రి-షేక్ మదార్) నుండి కొనడానికి నిశ్చయించుకొని బయానా ఇవ్వనైనది. ఎవరికైన యెట్టి ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెల్వడిన తేదినుండి వారం దినములలోగా తెలియబరచవలెను. ఆపైన ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు

కలకొండ లలితాబాయి W/O కె. లక్ష్మీనారాయణ

సెకండ్‌బజార్, ఇంటి నం. 5088. సికింద్రాబాద్.

ఇన్‌ఫెన్‌టోన్ గ్రైప్‌వాటర్ కొని

ఉత్తమ బహుమతులు పొందండి.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము హైదరాబాద్ 1959 నందు లభించును.

1-1-1959 నుండి 10-2-59 వరకు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో అజంతా గేటువద్దగల మా స్టాల్ నెంబర్లు. 635, 636, 637 కు దయచేయండి.

దిగువ బహుమతులు గలవు:

(1) రిఫ్రిజిరేటరు. (2) గాడ్‌రెజ్ స్టోర్‌వెల్ ఫ్యాబ్రికెట్. (3) ఉషా కుట్టుమిషను. (4) హిందూ సైకిల్. (5) ఉషా ఫ్యాన్ మరియు ఇతరములైన 10 కన్‌సోలేషన్ బహుమతులు.

పూర్తి వివరములు మా స్టాల్స్ వద్ద మరియు పంచిపెట్టబడు కరపత్రములద్వారా పొందవచ్చును.

స్టాల్స్ వద్ద ఉచిత చిత్రప్రదర్శనములు చూడవచ్చును.

హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

హైదరాబాద్ - (ద)

నేటి రాత్రి నేటి రాత్రి

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి

జయసింహ

మినర్వా టాకీస్

సికింద్రాబాద్.

చమ్రియా విడుదల.

(Oima)

ప్రకటన

శ్రీ॥ శే॥ పిరెల్లి చెందమ్మ గారు వారి మరణ సమయమందున వారి తాలూకు హైదరాబాద్ కిషన్‌గంజ్‌లోని డోర్ నెం. 15-2-492 గల గృహమును నాతో పాటు నాల్గు భాగములుచేసి వీలునామా పూర్వకముగా మా నలుగురికి సమస్త హక్కులతో సంక్రమింపజేసినది. ఇప్పుడు మాలో వాటాదారైన చందాలింగయ్య గారి కుమారుడు విశ్వనాథంగారు మా విరోధుల ప్రోద్బలమువల్ల సదరు పైగృహమును అన్యాక్రాంతము జేయుటకు ప్రయత్నించుచున్నాడని మాకు తెలియవచ్చినది. కాబట్టి ఎవరున్నూ సదరు గృహమును క్రయము పొందుటగాని తాకట్టు పొందుటగాని జరపకూడదు. అట్లు జరిపే యెడల సదరు క్రయములు తాకట్లు మమ్ము ఏ విధముగాను బైండు చేయవనియూ సదరు అన్యాక్రాంతములకు మేము జరుపు సివిల్ క్రిమినల్ చర్యలకు వారే బాధ్యులగుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు

చందాలచ్చమ్మవాలు

మొ॥ పోచన్నపేట్

తా॥ జనగాం, జి. నల్గొండ.

తేది॥ 19-1-59

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండరు నోటీసు

తిరిగి పిలుపు

రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్ద నుండియు, ప్రసిద్ధి వహించిన సంస్థల నుండియు సీలు చేయబడిన టెండర్లు దిగువ పేర్కొన్న పనులకు విడివిడిగా హైదరాబాదులోని రెడ్ హిల్స్‌లోగల పి.డబ్ల్యు.డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారికి 10-2-1959 తేది సా. 3-30 గం. వరకు స్వీకరించబడును అదేరోజు సా 4 గం. కు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వివరములు	పనిపేరు: హైదరాబాదు-మల్లేపల్లి రోడ్ మై 2-0 నుండి 14-0 వరకు డస్టుపూరింగ్	హైదరాబాదు మల్లాపల్లి రోడ్ మై 14-0 నుండి 25-0 వరకు డస్టుపూరింగ్	హైద్రాబాదు-మల్లాపల్లి రోడ్ మై 25-0 నుండి 35-0 వరకు డస్టుపూరింగ్
	1	2	3
కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు	పూర్తి కంట్రాక్టు	పూర్తి కంట్రాక్టు
	రు. 1,70,000	1,77,000	1,81,600
బయానా ధనం	రు. 4,250	4,480	3,290
అగ్రిమెంటు బాండు వ్రాయు సమయమున చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు మొత్తం	రు. 4,250	4,480	3,290
పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	12 నెలలు	12 నెలలు	12 నెలలు
అమ్మకం వన్నుసహా సెట్టు 18 టెండరు పత్రము వెల	రు. 12 - 26	18 - 26	12 - 24
టెండరు పత్రములు విక్రయించు తేదీలు	29-1-59 నుండి 6-2-59 వరకు	29-1-59 నుండి 6-2-59 వరకు	29-1-59 నుండి 6-2-59 వరకు

చలానా రూపములో టెండరు పత్రముల వెల చెల్లించి దరఖాస్తుచేసి హైద్రాబాదు రెడ్‌హిల్స్‌లోని పి.డబ్ల్యు.డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము నుండి 29-1-59 నుండి 6-2-59 వరకు టెండరు పత్రములు పొందవచ్చును. III యితర చెల్లింపులు అనే పద్దు క్రింద హైదరాబాదు పి.డబ్ల్యు.డి. రోడ్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర చలానా జమకట్టవలెను.

సం. కె. రామస్వామి

సూపరింటెండింగ్ ఇంజినీర్, పి-డబ్ల్యుడి- హెడ్ క్వార్టర్స్ సర్కిల్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్. ద.

టయర్లను మార్చే సమయము వచ్చిందా?

ఎఱ్ఱని చుట్టురేఖగల టయర్లనే కొనండి!

ఇండియా సూపర్ టయర్లమీదగల మనోహరమైన ఎఱ్ఱని చుట్టురేఖ మంచి వసతినమునకు, ప్రయాణములో సౌఖ్యమునకు మరియు రక్షణకు గుర్తు!

టయర్లలో శ్రేష్ఠమైన ఇండియా సూపర్ టయర్లనే కొనండి!



ఇండియా సూపర్

ట్యూబ్‌లెస్ లేక ట్యూబు కలది

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

IT.72

నాణ్యమైన 4 వ సంయుక్త వారము.

"అమ్మా! ఒక్కమాట ఇవ్వు. వాళ్ళిద్దరి పెళ్ళి కళ్ళారాచూసే అదృష్టం నాకెటూలేదు. కనీసం అన్నయ్య. నువ్వు ఆ మాట యిస్తే హాయిగా ఈ పెళ్ళి ఎలా జరుగుతుందో చూస్తాను."

"నాకు తెలియకుండా నా బిడ్డకు పెళ్ళిచేస్తారా? నీ భార్యను నువ్వు తెచ్చుకో. అప్పుడే మీ అమ్మ కన్ను మూస్తాను."

"వాళ్ళు పెళ్ళి రద్దుచేసుకోవడమేకాదు. మనతో బంధవైరం కూడా పెంచుకున్నారు. ఎలాగైనా ఆత్మశాంతిస్తుంది."

...వైషమ్యాలను పెంచుకున్న బిడ్డల కుటుంబాలను ఏకంచేయాలని...

అన్నపూర్ణావారి

మాంగల్యబలం

తల్లులుపడే తాపత్రయం చూడాలంటే

సకుటుంబంగా చూడదగిన అత్యుత్తమ చిత్రం...

ప్యాలెస్ హైదరాబాద్. | అజంతా సికింద్రాబాద్. | రామా వరంగల్.

నేడు 2 ఆటలు:— 6-0 మరియు 9-30 గంటలకు. (నవయుగ రిలీజ్)

(Trupix)

EditedPrintedand Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.